18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 11 మార్చి 2025 | పేజీలు 11

## తెప్పపై రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామివారి అభయం



8లో

# ఈ పల్లెకు ఏమైంది ?

- గ్రామాల్లో కనబడని పచ్చదనం
- నాగలి పట్టి దుక్కులు దున్నే నాథుడే లేడు
- కుల వృత్తుల వారు దూరమయ్యారు
- పల్లెలు వదిలి పట్టణాలకు వలసలు
- పనిముట్లు పోయి యంత్రాలు వచ్చే
- అంతా కలుషితమే



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పల్లెటూరు అనగానే చుట్టు పక్కల పచ్చని పొలాలు, పిల్ల కాలువలు, పెద్ద కాలువలు, కాలువ గట్లు, కొబ్బరి తోటలు, అరటి తోటలు, మామిడి తోటలు, చల్లటి పైరుగాలి, పెద్ద పెద్ద పెంకుటిల్లు ఇలా బాపుగారి బొమ్మల ఉంటాయి. సహజత్వానికి దగ్గరగా ఉంటాయి. మనుషుల మధ్య బంధాలు, అనుబంధాలు పెనవేసుకుని పోయేది పల్లెటూర్లోనే. సహాయం అనగానే ప్రతి ఒక్కరూ ముందు వరసలో ఉండేవారు. జనంతో పల్లెటూర్లు నిండుగా ఉండేవి. చేతిలో చర్లకోలు పట్టుకొని నాగలికి రెండేళ్లు కట్టుకుని వాటిని వదిలిస్తూ, బురద తొక్కుకుంటూ పొలం దున్నుతూ, చేతులు బొబ్బలెక్కినా

మిగతా 8లో



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 265 అర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంనకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోవడానికి వీలుగా కుర్చీలు ఏర్పాటు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అర్జీదారులను గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటు చేసి వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తహసీల్దారులు, ఎంపిడిఓలు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా

మిగతా 2లో

# నూనె గింజల సాగుకు ప్రణాళికను సిద్ధం చేయండి

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో విస్తీర్ణం, ఉత్పత్తి దిగుబడి లక్ష్యాల ఆధారంగా నూనె గింజల సాగుకు ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరము నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఆయిల్ సీడ్ మెషీన్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూనెగింజల సాగుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించడంలో భాగంగా మండలాల వారీగా క్షేత్రస్థాయిలో ఎఫ్‌పిఒలు భాగస్వామ్యంతో వాస్తవ పరిస్థితులను తెలుసు కునేందుకు రైతుల ఆసక్తి ప్రభుత్వం ద్వారా వారికి అందించే సహాయ సహకారాలు సంబందిత విషయాలపై అవగాహన పెంచి సమగ్ర నివేదికను తయారు చేయాలన్నారు. నూనెగింజల సాగుకు అవసరమైన విత్తనాల పంపిణీ, రైతులకు శిక్షణ, క్లస్టర్ ఫ్రంట్‌లైన్ ప్రదర్శనల పర్యవేక్షణ, పంట బీమా, సూక్ష్మ నీటిపారుదల, వ్యవసాయ ఋణం సంబందిత అంశాలపై చర్చించాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం నూనెగింజల పంటలో భాగంగా మొదటి స్థానంలో వేరు శెనగ ఉండగా, తరువాత సీసం, పొద్దు తిరుగుడు గింజల సాగు, ఆయిల్ సీడ్ కలవని వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, వ్యవసాయ శాఖ ఎడి సావిత్రి, నాబార్డ్ డిడిఏం సునీల్, డిటిఒ రామచంద్ర, శాస్త్రవేత్త సంధ్య, ఎడిహెచ్ కోటేశ్వరరావ్, ఎడిఎ విజయ శంకర్ రెడ్డి, సంబందిత అధికారులు పాల్గొన్నారు.





# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

**ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ మణికంఠ చందోలు సంబంధిత పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం నగరంలోని స్థానిక జిల్లా ఏఆర్ పోలీస్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎన్.మణికంఠ చందోలు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి 41 ఫిర్యాదులు స్వీకరించారు. ఆయన పోలీసు సిబ్బందికి ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆస్మిక తనిఖీ చేసిన తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు

వివరాలు 8లో



## రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.24 (మంగళవారం)
సెహరి : 5.08 (బుధవారం)

## ఎమ్మెల్సీ రవిచంద్రకు అభినందనలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** శాసన మండలి సభ్యుడిగా ఎంపికైన బీదా రవిచంద్రకు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ అభినందనలు తెలిపారు. సోమవారం ఉదయం మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఎంఎల్‌సిగా పార్టీ బి పాం అందుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ బీదా రవిచంద్ర రెండవ సారి శాసన మండలి సభ్యుడిగా ఎంపిక కావడం పార్టీకి శుభ పరిణామం అన్నారు. తెలుగుదేశం పార్టీలో బడుగు బలహీన వర్గాలకు ఇచ్చే ప్రాధాన్యత మరోసారి తేటతెల్లం అయిందన్నారు. రవిచంద్ర ఎంపికతో ఉమ్మడి నెల్లూరు జిల్లాకు మంచి రోజులు వచ్చాయన్నారు.



## నిరుపేదలకు ఫల సరుకులు పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్ న్యూస్:** గూడూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి నెల జరిగే హెల్పేజ్ కార్యక్రమం సోమవారం సాయంత్రం రోటరీ భవనంలో ఈ కార్యక్రమంలో 25 మంది నిరుపేద వృద్ధులకు బియ్యం, ఫలసరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు రోటేరియన్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి రోటేరియన్ జి.జి.నాయుడు, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ రోటేరియన్ బి.మయూరి శ్యామ్ యాదవ్, రోటేరియన్స్ రవికుమార్, లబ్దిదారులు పాల్గొన్నారు.




## వాహనాల తనిఖీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు మండలం పరిధిలోని పోటు పాలెం సర్కిల్లో రాంగ్ రూట్‌లో వస్తున్న నలుగురుకి ద్విచక్ర వాహన చోదకులకు సోమవారం రూరల్ ఎస్సై మనోజ్ జరిమానా విధించారు. ద్విచక్ర వాహన దారులు రోడ్డు నిబంధనలు మేరకే డ్రైవింగ్ చేయాలని. ప్రమాదాలు గురికాకుండా ఉండాలన్నారు. సరైన పత్రాలు లేనిచో వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ జీరిమానాలు ఉంటాయన్నారు. హెల్మెట్ లేనిదే వాహనాలను నడపరాదన్నారు. నలుగురు వాహన చోదకులకు జరిమానాలు వేసినట్లు తెలిపారు.



## ఎంపీయుపి స్కూల్‌లో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట

**ఐరాల, మేజర్‌న్యూస్:** మండలంలోని యం.పీ.యు.పి స్కూల్‌లో టీచర్స్, దాతలు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు సహకారంతో సోమవారం ఉదయం 9 గంటలకు సరస్వతి దేవి విగ్రహ సంప్రోక్షణ, గణపతి పూజ, పుణ్యాహవచనం, అభిషేకం, హెూమం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఎస్.ఎం.సి. చైర్మన్ సుధాకర్ ,మండపం దాత వీరభద్రయ్య, సతీమణి, దాతలు, పేరెంట్స్, ఉపాధ్యాయులు సరస్వతి దేవికి గజమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఆలపించిన భక్తిగీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. కంచావారిఇండ్లు గ్రామానికి చెందిన మహేష్ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి, జయరామరాజు, వెంకటరమణ, ప్రభాకర్, కపిలేశ్వర్, వినాయకయ్య, మురళియాదవ్, పద్మనాభం, హరిత, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నంది మండలం బాలకృష్ణం రాజు దాతృత్వంలో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిరుపేద గర్భిణీ స్త్రీలకు వెజిటేబుల్ రైస్, గుడ్డు, అరటిపండు, వాటర్ బాటిల్స్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా. డాక్టర్ రాజా చేతుల మీదుగా పంపిణీ చేశారు. షరీనా మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక 11 సంవత్సరముల నుండి నిరంతరాయంగా ఈ ప్రోగ్రాం చేస్తున్నందుకు వారందరినీ అభినందిస్తున్నానని. దాతగా వ్యవహరించిన నంది మండలం బాలకృష్ణ రాజు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారి కుటుంబానికి భగవంతుడు అన్నివేళలా సహాయం చేయాలని కోరారు. ఆసుపత్రికి వచ్చేటువంటి గర్భిణీ స్త్రీలు రానున్నఎండాకాలందృష్టిలో పెట్టుకొని ఆసుపత్రికి ముందుగా వచ్చి పరీక్షలు అన్నీ చేయించుకోవాలని మీ రక్తం యొక్క శాతాన్ని మెరుగుపరుచుకుని మంచి బిడ్డకు జన్మనిచ్చినట్లయితే ఆసరా పథకం కింద 5000/- రూపాయలు మీ అకౌంట్ లో పడతాయనిలి కావున మీరందరూ బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని కోరారు. బాలకృష్ణ రాజు మాట్లాడుతూ నేను జే.వి.వి ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం నాకు చాలా సంతోషంగా ఉందని అవసరమైతే జే.వి.వి.వారితో కలిసి ఇంకా మంచి కార్యక్రమాలు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగరాజు, చెంచు నారాయణ, పురుషోత్తమ రావు, ప్రభాకర్, వెంకట్, సుబ్బారావు, సుమన్, రజనీకాంత్, మస్తాన్, ఇబ్రహీం, శ్రీనివాసాచారి, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 265 అర్జీలు

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిఆర్ఓ నరసింహులుతో పాటు డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు. శాఖల వారీగా రెవెన్యూ -172, వాటర్ రిసోర్స్-2, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -7, పోలీస్ శాఖ-6, సర్వే అండ్ ల్యాండ్స్ -11, ఎక్సైజ్ శాఖ -2, పంచాయతీ రాజ్ -13, సివిల్ సప్లై- 6, ఎస్సి కార్పోరేషన్-3, డిసిహెచ్‌ఎస్-2, ఏపిఎస్ ఆర్టిసి- 1, సర్ప్-2, రూరల్ డెవలప్మెంట్-2, నేషనల్ హైవేస్-3, పొల్యూషన్ కంట్రోల్ -1, ఏపిఎస్పిడిసిఎల్ -2, జిఎస్డబ్ల్యుఎస్-1, హౌసింగ్ -3, సాంఘిక సంక్షేమ శాఖ-7, ఎన్టిఆర్ వైద్య సేవ-1, గిరిజన సంక్షేమ శాఖ -1, విద్య శాఖ -7, బిసి కార్పోరేషన్-1, ఐసిడిఎస్ -2, దేవాదాయ శాఖ -1, ఇండస్ట్రీస్ -3, మత్స్య శాఖ-1, ఆర్అండ్‌బీ-1, కాలేజీ-1 వెరసి మొత్తం 265



వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరూ వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



## గడ్డి వాము దగ్ధం

**వాకాడు మేజర్‌న్యూస్:** వాకాడులోని దువ్వూరు భాస్కరయ్య ఇంటి ఆవరణలో ఉన్న గడ్డివామి ప్రమాదం చాతు దగ్ధమైంది. సోమవారం బాధితుడు దువ్వూరు భాస్కరయ్య వివరాలు మేరకు తన ఇంటి ఆవరణంలో రూ.40వేలతో గడ్డివాము కొనుగోలుచేశానన్నారు. ప్రమాదవశాత్తు గడ్డివాము మంటలు రావడంతో కోట ఫైర్ స్టేషన్‌కి సమాచారం చేశామని ఫైర్ వాహనం వచ్చే లోపల గడ్డివామి తగలబడి పోయిందని బాధితుడు వాపోయాడు. ఫైర్ సిబ్బంది రెవెన్యూ అధికారులు జరిగిన సంఘటన పరిశీలించారు. సంబంధించిన అధికారులకి తెలియజేస్తామని అధికారులు తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ఐరాల, మేజర్‌న్యూస్:** మండలంలోని మహిళా ఉపాధ్యాయులు ఎంఈఓ కార్యాలయంలో సోమవారం సాయంత్రం జాతీయ మహిళా



దినోత్సవం జరుపుకున్నారు. అధ్యక్షులుగా ఉషారాణి, సీనియర్ ఉపాధ్యాయులు వాణి, కుసుమకుమారి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేకంగా జరుపుకునే దినము అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒకటని, మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సరోజమ్మ, లీలావతి, గుణసుందరి, అమ్ములు, రోజా రాణి, కరుణ, సుహాసిని, త్రివేణి, ఎంఆర్‌సి సిబ్బంది అనిత, యశోదమ్మ, యుటిఎఫ్ జిల్లా సెక్రెటరీ డి.ఏకాంబరం, మండల జనరల్ సెక్రటరీ యుటిఎఫ్ కె.అరుణ్ కుమార్, ఎస్ టి యు డిస్టిక్ సెక్రెటరీ జి .కిషోర్ కుమార్, యుటిఎఫ్ మండల జనరల్ సెక్రటరీ కె.యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

## టైలరింగ్ శిక్షణ తరగతులకు మహిళలు దరఖాస్తులు చేసుకోవాలి

**వాకాడు మేజర్‌న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వము 2024-25 ఆర్థిక సంవత్సరానికి మహిళా సాధికారిత కింద మహిళలకు బేసిక్ టైలరింగ్ శిక్షణ నేర్చుకొనుటకు దరఖాస్తు లు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీవో శ్రీనివాసులు స్థానిక విలువలతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిసి, కమ్మ, కాపు,రెడ్డి, ఇబీసీ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ మహిళలకు బేసిక్



టైలరింగ్ శిక్షణ ఇవ్వడానికి 45 రోజులు, 60 రోజులు, 90 రోజులు మహిళకు టైలరింగ్ శిక్షణ ఇస్తారన్నారు, శిక్షణ పూర్తి వెంటనే ప్రభుత్వం మోడల్ కుట్టు యంత్రం పంపిణీ చేస్తుందన్నారు. 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు లోపు మహిళలు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మండలంలోని ఆయా సచివాలయం ద్వారా ఎంపీడీవో లాగిన్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు.

## యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం మండలం పార్టీ కార్యాలయం నందు సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు...జిల్లా పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు భూమాన్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 12వ తేదీన యువత మరియు విద్యార్థి నాయకులతో కలిసి, చిత్తూరు జిల్లా కేంద్రం లో తలపెట్టిన యువత పోరుకార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించిన పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ సునీల్ కుమార్, అనంతరం మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నిరుద్యోగ భృతి అన్నారు. లక్షలాది మంది నిరుద్యోగులను మోసం చేశారు. రాష్ట్రంలో పనులు పూర్తి అయిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసి పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్నారు. ఈ అంశాలపై మార్చి 12వ తారీకున 'యువతపోరు' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తోంది. ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకరి సంఘం అధ్యక్షులు ఎం.బి.కుమార్ రాజా, మండల పార్టీ కన్వీనర్ పాలేరు రామచంద్రా రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మెన్ దత్తాత్రేయ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ డాక్టర్స్ వింగో అధ్యక్షుడు మిద్దింటి మణి రాజ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, షాకీర్, ఖాదర్, పరదేశి, ప్రకాష్ గౌడ్, రఘుపతి రాజు,మునిరత్నం, కిరణ్, జగదీష్, కుట్టి, భాస్కర్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని చిట్టమూరు తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సతీష్ కుమార్ విలేకరులకు తెలిపారు. వెంకటగిరి నుండి బదిలీ పై వచ్చిన ఆయన తహసిల్దార్‌గా సోమవారం బాధ్యతలు చేపట్టారు.ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సమస్యలపై అర్జీలు స్వీకరించిన ఆయన రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇక్కడ పని చేస్తూ సెలవులో ఉన్న ఐఎస్ ప్రసాద్ నెల్లూరు కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లడంతో సతీష్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూ రికార్డుల తారుమారు, కార్యాలయాలకు అతుక్కుపోయి కొనసాగుతున్న దళారుల దందా, పేరుకు పోయిన భూ సమస్యలకు అడ్డగా ఉన్న చిట్టమూరులో భూ సమస్యల పరిష్కారంలో సవాళ్లను ఎదుర్కొంటారా, రాజీ పడతారా చూడాల్సి ఉంది. చిట్టమూరులో భూ అవినీతి లీలలపై జిల్లా, రాష్ట్రస్థాయిలో వివాదాస్పదమైన సవాళ్లను సైతం ఏ విధంగా ఎదుర్కొంటారో చూడాల్సి ఉంది. సర్వీసు చరమాంకంలో బాధ్యతలు చేపడుతుండడం విమర్శలకు తావిస్తోంది. పేదల భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉంది.

## కొండ మల్లీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లీశ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు. సోమవారం కొండమల్లీశ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పానగల్‌లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు అవసరమయ్యే విద్యా సామాగ్రిని శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి అందజేశారు. ఆయన మాట్లాడుతూ రానున్న పరీక్షలలో బాగా చదివి జిల్లాస్థాయి రాష్ట్ర స్థాయి ర్యాంకులతో పాఠశాలకు మరియు అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాల్సిందిగా భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోమలాదేవి, ఫిజికల్ సైన్స్ అధ్యాపకులు బాల గురుమూర్తి, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి కరిముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్, కాంగ్రెస్ యువ నాయకులు ఆంటోనీ, మునిరాజా, కామి నాగరాజు, గుణశేఖర్, తేజ, మహేష్, నాగరాజు, సంతోష్, మాస్, తరుణ్, రవి పాల్గొన్నారు.

## నాటు తుపాకితో పట్టుబడిన వ్యక్తి అరెస్ట్



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాలెం మండల కేంద్రంలోని బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్‌ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు. సోమవారం ఉదయం 10:30 గంటలకు సమయంలో బంగారుపాలెం మండలం, వెలుతురుచేను గ్రామ సమీపంలో కాశీ, వయస్సు 40 సంవత్సరాలు. బాలకృష్ణ పులి మడుగు గ్రామం, వెలుతురు చేను పంచాయతీ, బంగారుపాలెం మండలం ఇతను అడవి జంతువులను వేటాడడం కోసం నాటు తుపాకీ పెట్టుకుని ఉండగా అతనిని నాటు తుపాకితో సహా పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఎమ్మెల్సీ బీద రవిచంద్రకు ఘన సన్మానం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేలు కోటాలో ఎమ్మెల్సీగా ఎంపికైన జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బీసీ నాయకులు నాయకులు బీద రవిచంద్ర యాదవ్ అమరావతిలో నామినేషన్ సందర్భంగా రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి ఘనంగా సత్కరించి సన్మానించారు. రాయలసీమ నుండి బీసీకి చెందిన బిటి నాయుడు ఎమ్మెల్సీగా ఎంపిక కావడం సంతోషమని తెలిపారు. గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు. నారా లోకేష్ మూడు ఎమ్మెల్సీలు బలహీన వర్గాలు వారికి ఇచ్చి అందులో బీసీలకు రెండు స్థానాలకు కేటాయించడం. ఎస్సీ మహిళకు ఒక స్థానాన్ని కేటాయించడం హర్షించదగ్గ పరిణామం. ఇది బీసీలు బలహీన వర్గాల ప్రభుత్వాన్ని నిదర్శనమే అని తెలిపారు.

## సచివాలయం ఎదుట బిందెలతో మహిళల నిరసన

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం ఆర్‌కేవీబీ పేట గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న వీధిలో 70కి పైగా ఇండ్లకు కొళాయి నీరు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సచివాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచ్‌కు పలుమార్లు సమస్యను తెలియజేసినా పట్టించుకోవడం లేదని, సమస్యను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సమస్యను వెంటనే పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయానికి బిందెలతో ర్యాలీ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శి కూడా చెప్పిన సమస్యను తీసుకుంటున్నారని మహిళలు ఆరోపించారు. సర్పంచ్ సమన్వయంతో పనిచేయడం లేదని ఆరోపించిన వారు, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బిందెలతో నిరసన తెలిపారు. పై అధికారులు వెంటనే చర్యలు తీసుకుని నీటి సమస్యను పరిష్కరించాలని, తమకు న్యాయం చేయాలని మహిళలు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి త్రాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.



## శ్రీకాళహస్తీశ్వరాలయ పైకప్పు పునరుద్ధరణ పనులు పూర్తి

**తిరుపతి ఎంపీ గురుమూర్తికి కృతజ్ఞతలు**

**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పైకప్పు ప్లాస్టింగ్ పునరుద్ధరణ పనులు సంప్రదాయ పద్ధతుల్లో విజయవంతంగా పూర్తయ్యాయి. 60 వేల చదరపు అడుగులు విస్తీర్ణంలో ఈ



పునరుద్ధరణ పనులను చేపట్టారు. ప్రత్యేకంగా వర్షపు నీటి లీకేజీని నివారించేందుకు ప్రాచీన, పర్యావరణహిత పద్ధతులలో పనులను చేపట్టారు. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి విజ్ఞప్తి మేరకు పూణే వెంకటేశ్వర హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత బి.వెంకటేశ్వరరావు 5కోట్ల వ్యయంతో ఈ పనులను చేపట్టారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ఆలయ దైవ సంప్రదాయాలను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషించిందని, సుమారు 500 సంవత్సరాలు మన్నిక ఉంటుందని ఎంపీ తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి భక్తులు తరపున బి.వెంకటేశ్వర రావుకి, వారి బృందానికి తిరుపతి ఎంపీ గురుమూర్తి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఈ మహత్తర కార్యానికి మద్దతు అందించిన ఎపిగ్రఫీ డైరెక్టర్ డా.కె.మునిరత్నం రెడ్డికి దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులకు ఈఈ మురళీధర్ రెడ్డి డిఈ శ్రీనివాసులు రెడ్డి, ఏఈ కిషోర్, వర్కింగ్ స్పెక్టర్ ప్రతాప్ స్థపతి కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకీ చరిత్ర నుంచి పోతుందని అంజూర్ తారక శ్రీనివాసులు తెలియజేశారు.

## అన్ని ఆరోగ్య సేవలు అందుతున్నాయా...? :డాక్టర్ చైతన్య

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** గర్భవతిగా మీకు వైద్య ఆరోగ్య సిబ్బంది నుండి అన్ని ఆరోగ్య సేవలు అందుతున్నాయా అంటూ గర్భవతిని ప్రశ్నించారు. సోమవారం దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష యోజన పథకం కింద గర్భవతులను డాక్టర్ చైతన్య పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన గర్భం దాల్చినప్పటి నుండి కాన్పు సమయం వరకు ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు అవసరమైన ఆరోగ్య సేవలను సకాలంలో అందించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. రక్తహీనత గల వారికి ఐరన్ శుక్రోజ్ అందించడంతోపాటు,పలు ఆహార పదార్థాలతో రక్త పరిపుష్టి పొందేందుకు ఆకుకూరలు,పండ్లు వంటివి విధిగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఐరన్ మాత్రలు క్రమ పద్ధతిలో వాడుకోవాలని పేర్కొన్నారు. ప్రసవం వరకు ఉచిత పరీక్షలు చేయించుకోవాలని గర్భిణీలకు సూచించారు. ప్రసవం సమయంలో 108వాహనం సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పు అయ్యేట్లు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఆరోగ్య సంబంధమైన సలహాల కోసం అందుబాటులో ఉన్న ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎంలను సంప్రదించాలని తెలియజేశారు.



## కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ జాబితాలో మొదలియార్‌లను ఓబిసిలుగా గుర్తించాలి

**మొదలియార్ కుల సాధికార సమితి సభ్యులు**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గ సాధికార సమితి కమిటీ సభ్యులు సోమవారం శాసన మండలి సభ్యులు డాక్టర్ కంచెర్ల శ్రీకాంత్ ను కలిశారు. దేశవ్యాప్తంగా ఉన్న మొదలియార్ కులస్తుల అభివృద్ధికి సహకరించాలని టిడిపి మొదలియార్ కుల సాధికార సమితి కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు మునిరత్నం,ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ చెక్కునత్తం మణిలు కోరారు. ఆయన స్థానిక కుల సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మొదలియార్ కులాన్ని రాష్ట్ర ప్రభుత్వం బీసి–డిగా గుర్తించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో తమ కులాన్ని వెనుకబడిన తరగతులలో చేర్చడం వల్ల కుల సభ్యుల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం సైతం రిజర్వేషన్ జాబితాలో తమ కుల సభ్యులను ఓబీసీలుగా గుర్తిస్తే దేశ వ్యాప్తంగా ఉన్న తమ కుల సభ్యుల అభ్యున్నతికి ఎంతగానో తోడ్పడుతుందని, కావున ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, మొదలియార్ కులాన్ని ఓబిసి కులాల జాబితాలో చేర్చడానికి సహకరించాలని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మొదలియార్ కుల సాధికార సమితి కుప్పం నియోజకవర్గ ఉపాధ్యక్షులు సూర్యప్రకాష్, కో ఆర్డినేటర్ చెక్కునత్తం మణి, యువత అధ్యక్షులు బాలాజీ, ప్రభు, మంజు, కార్తీక్ పాల్గొన్నారు.





## పిజిఆర్ఎస్‌కు వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**– చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిద శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డి ఆర్ ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్‌లు అనుపమ, విజయలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని,ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్ధవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ–ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత సముద్ర వాణిజ్యానికి మహర్దశ : ఎంపీ గురుమూర్తి

**–బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్లు**
**– 2024కు మద్దతు వెల్లడించిన ఎంపీ**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** భారత సముద్ర వాణిజ్యానికి మహర్దశ పట్టనుందని వైసీపీ సీనియర్ నేత, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అన్నారు. ఇందుకు బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్లు–2024 ఎంతగానో ఉపకరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బిల్లుపై చర్చలో భాగంగా గురుమూర్తి మాట్లాడుతూ కొన్ని సవరణలు మినహా, సంపూర్ణ మద్దతు తమ పార్టీ తరపున ఇస్తున్నామన్నారు. ఈ బిల్లు కారణంగా సముద్ర వాణిజ్యంలో సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవచ్చ న్నారు. అలాగే దేశ సముద్ర చట్టాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మార్చడమే లక్ష్యంగా బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్లు–2024 ప్రవేశ పెట్టారన్నారు. బిల్లు ఆమోదం పొందడం ద్వారా వాణిజ్య రంగాన్ని ఆధునీకరించి ప్రపంచ మార్కెట్‌లో మన దేశం పోటీకి సిద్ధమవుతుందన్నారు. అలాగే వివాదాలు తగ్గుతాయని ఆయన అన్నారు. మేక్ ఇన్ ఇండియా లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా బిల్లులోని అంశాలున్నాయని ఆయన కొనియాడారు. భారతదేశంలోనే రెండో అతిపెద్ద సముద్ర తీర ప్రాంతం కలిగిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆయన అన్నారు. ఆ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ సభ్యుడిగా, దేశ సముద్ర వాణిజ్యాన్ని బలోపేతం చేయడానికి ఈ చట్టం ఆవశ్యకతను తాము గుర్తించామని ఆయన చెప్పుకొచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ బ్లూ ఎకానమీ పెంచడానికి అనేక చర్యలు తీసుకుని గణనీయమైన వృద్ధిని సాంధించిందన్నారు. ఇందులో భాగంగానే భావనపాడు, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల అభివృద్ధి చేయడంతోపాటు



తొమ్మిది ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధితో 9,000 కోట్ల స్థూల విలువ జోడించబడి లక్ష మందికి ఉపాధి లభించిందని డాక్టర్ గురుమూర్తి తెలిపారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న తిరుపతి పార్లమెంటు పరిధిలోని దుగరాజపట్నం పోర్టు నిర్మాణం గురించి గురుమూర్తి మాట్లాడుతూ 2014 పునర్వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న దుగరాజపట్నం నౌకాశ్రయ అభివృద్ధి ఇంకా ప్రారంభం కాలేదన్నారు. 2018 నాటికే మొదటి దశ నిర్మాణం పూర్తి కావాల్సి వుండిందన్నారు. ఇప్పటికీ ఎలాంటి అబివృద్ధికి నోచుకోలేదని లోక్‌సభ దృష్టికి ఆయన తీసుకెళ్లారు. దీనిని తక్షణమే ప్రారంభించి, రాష్ట్ర సముద్ర వాణిజ్య అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరారు. అలాగే బిల్లులో చేయాల్సిన సవరణల్ని కూడా ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వానికి నేరుగా ఆదేశాలివ్వడానికి అధికారం ఇస్తూ బిల్లులో చేర్చినప్పటికీ, వీటి పరిమితులు, ప్రత్యేకతలు కొరవడటం వల్ల అధికార దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోకపోవడం లోపంగా కనిపిస్తోందన్నారు. ఈ–బిల్స్ ఆఫ్ లేడింగ్ అమలు చేయడం ద్వారా సముద్ర రవాణా మెరుగుపడుతుందని అన్నారు. బిల్లులో నిజమైన హోల్డర్ల హక్కులను గుర్తించినప్పటికీ, బిల్లుల బదిలీలో మోసం లేదా తప్పుదోవ పట్టించే చర్యలపై సరైన రక్షణ చర్యలు లేవని ఆయన అన్నారు. వివాదాల పరిష్కారం గురించి తగినంత వివరంగా చర్చించలేదన్నారు. అందువల్ల రవాణాదారులు, కొనుగోలుదారులు, ఇతరులకు హక్కులు, బాధ్యతలపై వివాదాలు నెలకొనే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సరైన మౌలిక సదుపాయాలు, సమన్వయంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు రూపొందించాల్సిన అవసరం వుందని ఆయఆయన గుర్తు చేస్తూ డాక్టర్ గురుమూర్తి ప్రసంగాన్ని ముగించారు.

## యూట్యూబర్స్‌కు పోలీస్ స్టేషన్‌లోకి అనుమతి లేదు

**తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** గుర్తింపు లేని యూట్యూబర్స్ కు పోలీస్ స్టేషన్ పరిధిలోకి అనుమతి లేదని తిరుపతి జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు వెల్లడించారు. సోమవారం నాయుడుపేట పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీలు అనంతరం మీడియాతో మాట్లాడుతున్న సందర్భంలో ఎలాంటి గుర్తింపు లేని ప్రైవేటు యూట్యూబర్స్ లను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యక్తు లు అధికారిక సమాచారాన్ని ఏ విధంగా వీడియో తీస్తారంటూ ప్రశ్నించారు. ఈ సందర్భంగా నాయుడుపేట డిఎస్పీ చెంచు బాబు తో మాట్లాడుతూ అధికారిక కార్యక్రమాలకు యూట్యూబర్స్ ను అనుమతిచ్చొద్దంటూ సూచించారు. గుర్తింపు ఉన్న విలేకరులను అధికారిక కార్యక్రమాలు అనుమతించాలని వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం గుర్తింపు పొందిన సంస్థల కంటిబ్యూటర్లను మాత్రమే అనుమతించాలని . నాయుడుపేట డిఎస్పి చెంచు బాబుకు ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలియజేశారు.విలేకరుల సమావేశం ప్రారంభమైంది. అనంతరం విలేకరులతో ఎస్పీ మాటా మంతి కలిపారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ సమావేశంలో నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు, నాయుడుపేట అర్బన్ సీఐ బాబి, రూరల్ సీఐ సంగమేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

## ఏజిపి గ్యాస్ పైప్‌లైన్లపై తవ్వకాల నిషేధం

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** తిరుపతిలోని ఒటెరూ,అవిలలా, ఏజి అండ్ పి ప్రథమ్ ద్వారా వేయబడిన సహజ వాయువు పైప్ లైన్ ఇటీవల నీటి లైన్ కనెక్షన్ను అమర్చడానికి ప్రయత్నిస్తున్న ఇంటి యజమాని చేపట్టిన తవ్వకాల కారణముగా పాడైంది. తదితర ప్రాంతాల్లో గ్యాస్ పైప్ లైన్లు ఉన్నాయని, దీనిపై అవగాహన లేని వ్యక్తులు గ్యాస్ పైప్ లైన్ పై తవ్వకాలను నిషేధిస్తున్నట్లు పరిశ్రమ యాజమాన్యం సోమవారం తెలియజేశారు. పైపులైన్ లపై తవ్వకాల కారణంగా గ్యాస్ లీక్ అయ్యి ఆస్తి నష్టం తో పాటు ప్రాణ నష్టం జరుగుతుందని పత్రికా ముఖంగా, అనౌన్స్మెంట్ ద్వారా ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని పైపులైన్లపై జెసిబిలతో ఇతర యంత్రాలతో తవ్వకాలు చేపట్టే ముందు ఏజిపి యాజమాన్యానికి ముందుగా సమాచారం తెలియజేయాలన్నారు. పైపులైన్లపై తవ్వకాలు జరుపకూడదని హెచ్చరిస్తున్నప్పటికీ కొందరు వ్యక్తులు సమాచారం తెలియజేయకుండా గ్యాస్ పైప్ లైన్ పైతవ్వకాలు జరిపి ఆస్తినష్టం కలిగించిన విషయం గా సదరు వ్యక్తుల పై ఏజిపి యాజమాన్యం చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ కు అధికృత సంస్థ అయిన ఏజి అండ్ పి




ప్రథమ్ సంస్థ ద్వారా మీడియం డెన్సిటీ పాలిథీలిన్ సహజ వాయువు పైప్‌లైన్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. పైప్‌లైన్‌లో జరిగిన నష్టాన్ని కంపెనీ త్వరగా పునరుద్ధరించింది. గ్యాస్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధంరించేలా చూసింది.దయచేసి గ్యాస్ పైపులైన్ల కు దగ్గరగా మర్మతులు చేపట్ట దలచినవారు ఏజిపి యాజమాన్యం టోల్ ఫ్రీ నెంబర్ 1800 2022 999 ,9677110001 కు ముందుగా సమాచారం అందించి శిక్షా స్మృతి చట్టాలకు లోబడి సహకరించాలని ఏజీ, పి గ్యాస్ యాజమాన్యం కోరారు.దయచేసి గ్యాస్ పైపులైన్ల కు దగ్గరగా మర్మతులు చేపట్ట దలచినవారు ఏజిపి యాజమాన్యం టోల్ ఫ్రీ నెంబర్ 1800 2022 999,7200108123 కు ముందుగా సమాచారం అందించి శిక్షా స్మృతి చట్టాలకు లోబడి సహకరించాలని కోరారు.

## బరుగూర్ వాలీబాల్ క్లబ్ టోర్నమెంట్ ఫైనల్స్‌కు ముఖ్య అతిథిగా విప్ శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్రం, క్రిష్ణగిరి జిల్లా బరుగూరు నియోజకవర్గంలో బరుగూర్ వాలీబాల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆల్ ఇండియా వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. టోర్నమెంట్ ఫైనల్స్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బరుగూర్ వాలీబాల్ క్లబ్ సభ్యులు ధనపాల్, అశోకన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.







## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో ఏపీ మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతిలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



**శ్రీవారి సేవలో అంతర్జాతీయ చెస్ ఆటగాడు గుకేశ్:** తిరుమల కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారిని అంతర్జాతీయ చెస్ ఆటగాడు గుకేశ్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో గుకేశ్ స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## పీజీ ఆర్ఎస్ వినతులకు సత్వరమే పరిష్కారం

**– నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందే వినతులు, ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి నగర ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు అందించిన వినతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## రంగంపేట -2 జిల్లా పరిషత్ హై స్కూల్‌ను

## స్టేట్ అఫ్ ఆర్ట్ మోడల్ స్కూల్‌గా అభివృద్ధి చేయాలి : తిరుపతి కలెక్టర్



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** స్వర్ణనారావారిపల్లి అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రంగంపేట -2 (6 నుండి 10 వ తరగతి) జిల్లా పరిషత్ హై స్కూల్ ను స్టేట్ అఫ్ ఆర్ట్ మోడల్ స్కూల్‌గా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టర్ చాంబర్ నందు రంగంపేట-2 జిల్లా పరిషత్ హై స్కూల్‌అభివృద్ధిపై జిల్లావిద్యాశాఖాధికారి కె.వి.ఎన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, శ్రీ సిటీ ప్రతి నిధులలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనా దిశగా తమ స్వగ్రామమైన స్వర్ణ నారావారి పల్లె అభివృద్ధిలో భాగంగా చంద్రగిరి మండలం రంగంపేట -2 గ్రామం లోని పాఠశాలను స్టేట్ ఆఫ్ ఆర్ట్ మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేసేలా సంబందిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ పాఠశాలలో హై లెవెల్ స్ట్రక్చర్ తో అన్ని హంగులతో కూడిన వంట గది, డైనింగ్ హాల్, మరుగు దొడ్లు, త్రాగు నీరు, కంప్యూటర్ ల్యాబ్, ఐఎఫ్‌పి ప్యానెల్స్, అడ్వాన్స్ స్మార్ట్ క్లాస్ రూమ్స్, స్పోర్ట్స్ కిట్స్, ప్లే గ్రౌండ్, పాత్ వే, సైన్సు ల్యాబ్ తదితర మౌలిక వసతులను అత్యాధునిక పద్ధతిలో ఏర్పాటు చేయాలని తెలిపారు. రంగంపేట -2 పాఠశాల అభివృద్ధికి శ్రీ సిటీ వారి సౌజన్యంతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత అధికారులు వచ్చే అకడిమిక్ కు పనులు పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. పాఠశాలలో చదువు తో పాటు స్కిల్ డెవలప్మెంట్‌లో భాగంగా కో-కరికులం ఆక్టివిటీస్‌లో పిల్లలకు ప్రత్యేక నైపుణ్యం కల్పించి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో బాలాజీ, రంగంపేట-2 ఎంఈఒలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 50 వినతులు

### - కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 50 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 10 మంది తమ సమస్యలు తెలుపగా, 40 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ, కార్పొరేటర్ కుడితి సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ వార్డుల, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చేపల మార్కెట్ వద్ద వ్యర్థాలు కాలువల్లో వేయడం వలన దుర్గంధం వస్తోంది పరిష్కరించాలని, ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభించాలని కార్పొరేటర్ ఎస్.కే.బాబు కోరారు, తొండమాన్ చక్రవర్తి మార్గంలో కాలువలు లేనందున మురుగు నీరు ఇండ్లలోనికి వస్తున్నాయి పరిష్కరించాలని, పశుపర్తి సూపర్ మార్కెట్ వద్ద బోరు మరమ్మత్తులు చేయాలని, యుడిఎస్ సమస్య పరిష్కరించాలని, నగరపాలక సంస్థ ఔట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న నా భర్త మృతించాడని, తనకు జీవనోపాధి కల్పించాలని, టీడీఆర్ బాండ్లు ఇప్పించాలని, ఇంటి పైన వాలిన చెట్టును తొలగించాలని, నీటి కొళాయి పన్ను ఎక్కువ వస్తోంది సరిచేయాలని, సంజీవయ్య నగర్లో రాకపోకల కోసం ఉన్న దారి ఆక్రమించారు శరచేయాలని, అన్నమయ్య నగర్, గోవింద నగర్ వద్ద ఆలయ నిర్మాణం పేరుతో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు అడ్డుకోవాలని కోరారని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.

## వీహెచ్‌పీ నిరసనకు మద్దతు పలికిన బీజేపీ

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి ఆర్డిఓ ఆఫీస్ నందు సోమవారం ఉదయం విశ్వహిందూ పరిషత్ తిరుపతి జిల్లా వారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ, హిందూ సంఘాలు మద్దతు పలకడంతో భారీగా హిందూ బంధువులు అక్కడికి చేరుకొని జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనే నినాదాలు చేశారు. ఇటీవలే రాయచోటి శ్రీ వీరభద్ర స్వామి ఊరేగింపు జరుగుతున్న సమయంలో అన్య మతస్తులు ఊరేగింపుకు నిరసనగా నినాదాలు చేస్తూ హిందువులపై చేసిన దాడిని వ్యతిరేకిస్తూ తిరుపతి జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. భారతీయ జనతా పార్టీ తిరుపతి



జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ పిలుపు మేరకు చంద్రగిరి మండలం నుండి బిజెపి ముఖ్య నాయకులు హాజరవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సామంచి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ హిందూదేశంలో హిందూ దేవతలను పూజించేందుకు, ఊరేగింపులు చేయుటకు హిందువులకు స్వేచ్ఛ లేకపోవడం చాలా బాధాకరమని, పైగా అడ్డుకున్న హిందువులపై అక్రమ కేసులు పెట్టడంపై తీవ్రంగా వ్యతిరేకించారు. రాయచోటి హిందూ బంధువులకు జరిగిన అవమానాన్ని ఖండిస్తూ ఇలాంటి ఘటనలు పునరావతం అయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని పోలీసులను హెచ్చరించడం జరిగింది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అక్రమ కేసులు బనాయించిన పోలీసు అధికారులను వెంటనే విధులను తొలగించి హిందువుల మనోభావాలను కాపాడాలని తెలిపారు. లేనియెడల చలో రాయచోటి అనే కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హిందువులందరూ రాయచోటికి చేరుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం తిరుపతి ఆర్డిఓ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బిజెపిఅధ్యక్షులు సా మంచి శ్రీనివాస్, భాను ప్రకాశ్ రెడ్డి పొన్నగంటి భాస్కర్, జనతా పార్టీ ముఖ్య నేతలు సుబ్రహ్మణ్యం యాదవ్, ముని గంగిరెడ్డి, వెంకట ముని, ప్రసాద్, నరేష్ కుమార్ నాయుడు, కిరణ్ కుమార్ జైన్, దీనదయాల్ నాయుడు,బజరంగీ దళ్ యువత అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 102 ఫిర్యాదులు : ఎస్పీ వి. హర్షవర్ధన్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా నలుమూలల నుండి సోమవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్. ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు చెబుతున్న ప్రతి ఒక్క సమస్యలను వివరాలతో సహా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు పంపించి త్వరగా పరిష్కరించమని ఆదేశించారు. బాధితులు చెబుతున్న మాటలలో వాస్తవికతను దృష్టి లో పెట్టుకుని సమస్యలను పరిష్కరించడంలో వేగం పెంచాలని అధికారులకు ఆదేశించారు, సుదూర ప్రాంతాలను నుండి ప్రజలు వచ్చి వాళ్ళ భాదను మన వద్ద చెబుతున్నారని అలాంటప్పుడు సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించవద్దనిబాధితులు మన వద్దకు వచ్చి ఫిర్యాదు చేస్తే అ సమస్యను మనం పరిష్కరిస్తే వాళ్ళకు కలిగే అనందం చెప్పలేనిదన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జవాబుదారీతనం కలిగి ఉండాలన్నారు. ఇదిలా ఉంటే ప్రత్యేకించి వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని మరోసారి సిబ్బందికి అదేశించారు. అవకాశాన్ని బట్టి వికలాంగులు, వృద్ధులు, మహిళల సమస్యలను సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. అయా పోలీస్ స్టేషన్ లో అధికారులు స్పందించని పక్షంలో... అలాంటి సిబ్బంది పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి హేమంత్ అదనపు ఎస్పీలు కే రవి మనోహరాచారి శాంతిభద్రతలు , నాగభూషణరావు నేర విభాగం, జిల్లా లోని సిఐలు శ్రీనివాసులు, జయచంద్ర, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, రవీంద్ర, సుబ్బారెడ్డి, మురళీమోహన్ రావు, మురళీకృష్ణ మరియు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## 2026 మార్చికి తుడా టవర్స్ నిర్మాణం పూర్తి - ఎమ్మెల్యే ఆరణి

### - తుడా టవర్స్ వేలంకు విశేష స్పందన
### - ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి నగరంలోని ఆర్సీ రోడ్డులో నిర్మిస్తున్న తుడా టవర్స్ 2026 మార్చి నాటికి నిర్మాణం పూర్తి చేసి, అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఉదయం తుడా టవర్స్ నిర్మాణ పనులను అధికారులతో కలసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను తుడా ఉపాధ్యక్షులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయల చెరువు రోడ్డులోని అన్నమయ్య కూడలి సమీపంలో 3.60 ఎకరాల్లో తుడా టవర్స్ ను 345 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని అన్నారు. 2026 మార్చికి తుడా టవర్స్ నిర్మాణం పూర్తి చేస్థామని అన్నారు. 245 రెసిడెన్షియల్ ప్లాట్స్ తో పాటు కమర్షియల్ ప్లాట్స్ ను అధునాతన సాంకేతికతో నిర్మిస్తున్నామని అన్నారు. నాణ్యమైన మెటీరియల్ ను వినియోగిస్తున్నామని అన్నారు. తుడా టవర్స్ ప్లాట్స్ వేలం ఈ నెల 8వ తేది ప్రారంభమై 12 వ తేది తో ముగుస్తుందని అన్నారు. ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో మరిన్ని టవర్స్ నిర్మించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడా టవర్స్ ప్లాట్స్ కోసం చేస్తున్న వేలానికి మంచి స్పందన వస్తోందని అన్నారు. ప్రజలు వీక్షించేందుకు వీలుగా మోడల్ ప్లాట్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు. నగరంలో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నామని, త్వరలోనే ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునిక్రిష్ణ, కార్పొరేటర్లు ఎస్.కె.బాబు, నారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, ఈ.ఈ.రవీంద్ర, డి.ఈ.రాజు, తదితరులు ఉన్నారు.






## అరణీయర్ ఆధునికీకరణ పనులు పూర్తి చేయాలి

### - సంక్షేమ హాస్టళ్ళు ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి
### - ఎస్సీలను అందలం ఎక్కించిన ఘనత సీఎం చంద్రన్నకే దక్కుతోంది
### - ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



**సత్యవేడు, మేజర్ న్యూస్:** సత్యవేడు నియజకవర్గంలోని అరణీయర్‌తో పాటు కాళంగి ప్రాజెక్టులను ఆధునికీకరణ చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విజ్ఞప్తి చేశారు.సోమవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఏపీ అసెంబ్లీలో నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు ఆధునికీకరణ, ఎస్సీ సంక్షేమ హాస్టళ్ళు అభివృద్ధిపై మాట్లాడారు. ఉబ్బల మడుగు ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తే వరదయ్య పాలెం, బుచ్చి నాయుడు కండ్రిగ, సత్యవేడు మండలాలకు పైప్ లైన్ ద్వారా త్రాగునీరు అందించవచ్చని సభ దృష్టికి తెచ్చారు. ఇంకా డైనింగ్ హాళ్ళు, గదులు, మరుగుదొడ్లు వంటి పనులు సమగ్రంగా చేపట్టి పేద విద్యార్థులను ఆదుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. 45 సంవత్సరాల తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇవన్నీ నేటి యువతకు తెలియాలనే ఉద్దేశ్యంతోనే వివరిస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ముగిసిన బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తిరుపతి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం బీసీ కార్పొరేషన్ లోన్లకు అప్లై చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 115 యూనిట్లకు గాను1447 బిసి అభ్యర్థులు ఆన్లైన్లో అప్లై చేసుకోవడం జరిగింది. సోమవారం నిర్వహించిన ఇంటర్వ్యూలో 917 మంది హాజరైనారు. బ్రాంచ్ల వారిగా బ్యాంకు మేనేజర్ లకు అప్లికేషన్లను పంపడం జరిగిందని ఎంపీడీవో తెలియజేశారు.

## సహస్రనామాల శోభాయాత్ర

**పుంగనూరు, మేజర్ న్యూస్:** శ్రీ కళ్యాణ వేంకటరమణ స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గరుడోత్సవంలో ముందుగా నూతనంగా స్వామివారి సహస్రనామ మాల శోభాయాత్ర నిర్వహించాలని పట్టణ ప్రముఖులు, కోరీనందున టిటీడి. తరఫున టెంపుల్ ఇన్స్పెక్టర్ సహకారంతో మంగళ వారం సాయంత్రం 4.00. కు శ్రీ స్వామి వారి సహస్ర మాల శోభా యాత్ర నిర్వహించబడుతుందని. ప్రతి ఒక్క హైందవ భక్తులు, కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈరోజుమధ్యాహ్నం 3.30. గం.కు పుంగనూరు తూర్పు మొగసాలలో వేలసివున్న శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవాలయం వద్దకు సాంప్రదాయ దుస్తుల్లో రావాలని పుంగనూరు పట్టణంలో మొదటగా నిర్వహిస్తున్న స్వామి వారి సహస్రనామ మాల శోభాయాత్ర జయప్రదం చేయాలన్నారు.

## విద్యార్థులకు విద్యా ఉపయోగకర వస్తువులు వితరణ



**చౌడపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థులకు దాత విద్య ఉపయోగకర వస్తువులను వితరణగా అందించారు విశ్రాంత ఎస్సై రేగంటి నరసింహులు 20వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన తనయుడు రేగంటి యోగానంద సతీమణి జ్యోతి కుమారులు తల్లి హాస్టల్ వార్డెన్ సురేష్ ఆద్వర్యంలో వసతి గృహంలోని 80 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించారు రమా బాయ్ సంఘం తరపున ఇదివరలో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించినట్లు దాతలు పేర్కొన్నారు ఏటా తన తండ్రి వర్ధంతి పురస్కరించుకుని సమాజ సేవకు అంకితమైన రేగంటి కుటుంబాన్ని పలువురు ప్రశంసించారు అందజేశారు ఈ సందర్భంగా దాతలు రేగంటి దేవానంద్ మాట్లాడుతూ ఉన్నత విలువలు లక్ష్యంతో విద్యార్థులు చదువుకోవాలని పేద పిల్లలు చదువులా సహాయార్థం రమా బాయ్ సంఘంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పేద పిల్లలు చదువుల సహాయార్థం సంఘం సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రేగంటి యర్రమ్మ జ్యోతి తేజ్ కార్తీక్ యోగ్ నిఖిల్ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** ఈనెల 23 వ తేదీ తిరుపతిలో తలపెట్టిన రాయలసీమ మాలల సింహ గర్జన సభ పోస్టర్లను సోమవారం పెద్దపంజాణి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల మాల మహానాడు అధ్యక్షుడు మంజునాథ్, రాయలసీమ జోన్ అధ్యక్షులు కెలవాతి సుబ్రమణ్యం, ప్రచార కార్యదర్శి తిప్పన్న,రంగప్ప బొమ్మల కుంట రెడ్డప్ప,మైనార్టీ నాయకులు నజీర్ సాబ్ నాగరాజ, సుబ్రహ్మణ్యం కొంతమంది ప్రజాసంఘాల నాయకులు కలిసి ఆవిష్కరించారు. మాలల సింహగర్జనకు పెద్ద ఎత్తున మాలలు అందరూ ఈనెల 23 3 తేదీన తిరుపతికి వచ్చి రాయలసీమ మాలల సింహ గర్జనను జయప్రదం చేయాలని కోరారు.

## శ్రీవారి సేవలో పాల్గొనే వాహన బేరర్లకు వస్త్రాలు పంపిణీ



**తిరుమల, మేజర్ న్యూస్:** శ్రీవారి వాహనాలను మోసే వాహన బేరర్లకు విజయవాడకు చెందిన భక్తుడు వస్త్ర బహుమానం చేశారు. స్థానిక వైభవోత్సవ మండపం లో దాత చేతుల మీదుగా దాదాపు 80 మంది వాహన బేరర్లకు వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ శ్రీవారిని మోసే మహాభాగ్యం వాహన బ్యారేర్లకు దక్కింది వారికి వస్త్రాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. శ్రీవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని శ్రీవారిని ప్రార్థించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయం పారిషత్యాదారు బాలసుబ్ర మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## టిటీడి ఆస్థాన విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్‌కు ఎమ్మెల్యే ఆరణి నివాళులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టిటిడి ఆస్థాన విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ పార్థివ దేహానికి సోమవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నివాళులు అర్పించారు. గరిమెళ్ల సతీమణి రాధమ్మను ఆయన ఓదార్చారు. వందలాది అన్నమయ్య పాటలకు స్వరాలు సమకూర్చి వాటిని పాడి శ్రీవారి వైభవాన్ని చాటిన గొప్ప విద్వాంసులు గరిమెళ్ల అని ఆయన కొనియాడారు. అన్నమయ్య పాట ఉన్నంత వరకు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మన మధ్యే చిర స్థాయిగా నిలిచిపోతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ ముని కృష్ణ, జనసేన నాయకులు రాజారెడ్డి, శ్రీవారి, రాజేష్ ఆచ్చారి, బాలాజీ పాల్గొన్నారు.





# శ్రీకాళహస్తి పట్టణంలో భూగర్భ డ్రైనేజీ అవసరం

**- రెవెన్యూ ఆఫీసులు బాగు చేయండి**
**- అసెంబ్లీలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీకాళహస్తి పట్టణంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అవసరమని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. ఈ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ అసెంబ్లీలో సోమవారం ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మురుగు కాలువల శుభ్రత గురించి పూర్తిగా గాలికొదిలేశారని చెప్పారు. ఈ పనులకు కూడా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాలయంతో పాటు తహసీల్దారు కార్యాలయాలు దుస్థితిలో ఉన్నాయని తెలిపారు. తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయం భవనం శిథిలావస్థకు చేరుకుని పైస్లాబు నుంచి పెచ్చులు ఊడిపడుతున్నాయని, వర్షం వస్తే కార్యాలయమంతా ఉరుస్తోందన్నారు. రేణిగుంట కార్యాలయం దుస్థితిలో కొట్టుమిట్టాడుతోందని చెప్పారు. కిటికీలు తలుపులు లేక పాత బట్టలు అడ్డుగా పెట్టి విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దుస్థితికి చేరుకున్న ఈ భవనాలు వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఉద్యోగులు ఆందోళన చెందుతూ విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో ఒక లక్షకుపైగా జనాభా, శ్రీకాళహస్తి రూరల్ మండలంలో 85 వేల మందికిపైగా జనాభా ఉన్నా రెండింటికి కలిపి ఒకటే తహసీల్దారు కార్యాలయం ఉందన్నారు. దీనిని విభజించి పురపాలక సంఘానికి, రూరల్ మండలానికి వేర్వేరు కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇక ఆర్డీవో కార్యాలయ పరిస్థితి చూస్తే కనీస వసతులు కూడా లేవన్నారు. ఇక్కడకు నిత్యం అధిక సంఖ్యలో ప్రజలు తమ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకురావడానికి వస్తున్నారని కనీసం ఆఫీసులో కొంత సమయం ఉండడానికి కూడా వీలులేని పరిస్థితి ఉందన్నారు. ఇలా సమస్యలు వలయంలోనున్న రెవెన్యూ కార్యాలయాల మహార్దశకు నిధులు మంజూరు చేయాలని కోరారు. రెవెన్యూ కార్యాలయ భవనాలు దుస్థితిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం పట్ల రెవెన్యూ ఉద్యోగులు తమ హర్షం వ్యక్తం చేశారు.

## మహిళా అరోగ్య సంరక్షనే..దేశ ప్రగతికి మూలం



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం డిగ్రీ కళాశాల మహిళా సాధికారిత విభాగ ఆద్వర్యంలో కుప్పం మండలం ఎన్.కొత్తపల్లి గ్రామంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు మాట్లాడుతూ మహిళలు ప్రస్తుతం వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణిస్తూ పురుషులకు ఏమాత్రం తీసిపోని విధంగా దేశ ప్రగతికి తోడ్పడుతున్నారని ఈ క్రమంలో కుప్పం పరిసరాలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతో పాటు గ్రామాల్లో మహిళా అభ్యుదయానికి తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ హరిత మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం దేశ ప్రగతికి పునాది అని ప్రతి మహిళా తమ జీవిత కాలంలో వివిధ స్థాయిలలో ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, వాటి నివారణ మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమం నిర్వహణ కొరకు తమ వంతు సహాయ సహకారాలు అందించిన గ్రామ సర్పంచ్ రాజశేఖర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధారాణి, మహిళా సాధికారిక విభాగ కోఆర్డినేటర్ ఆశ, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మహిళ దినోత్స

**యాదమరి మేజర్‌న్యూస్:** కె. గొల్లపల్లె ఉన్నత పాఠశాలలో సోమవారం పండుగ వాతవరణం లో ఘనంగా మహిళ దినోత్సవంను పురుష ఉపాధ్యయులు నిర్వహించారు. ఈకార్యక్రమం 16 మంది మహిళ ఉపాధ్యయు రాలకు, బోధనేత సిబ్బంది, గిఫ్టలతో సత్కారించి సన్మానించినారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమం నిర్వహించి స్త్రీలను గౌరవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని సీనియర్



ఉపాధ్యయులు కనకాచారి, మదన్ మోహన్‌రెడ్డి తెలియజేసినారు. స్త్రీ లేకపోతే సృష్టి లేదు, మనుగడకు, అర్ధం లేదని వారు పెర్కొన్నారు. హెచ్.యం లలిత, ఉపాధ్యాయురాలు అరుణ, సబిత, వాణి, జి.భారతి, ఉష, యం.భారతి, నీలవేణి, రాజరాజేశ్వరి, మంజులత, మంజుశ్రీ, విష్ణుప్రియా, లీలారాణి, అక్తర్, షర్మిల, నదియాలను సత్కారించడం జరిగింది అని ఇన్‌చార్జి హెచ్.యం. భాస్కర రెడ్డి తెలిపినారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## యువత పోరును విజయవంతం చేయండి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని విద్యార్థులు, యువతకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన నయవంచనను నిరసిస్తూ "యువత పోరు" కార్యక్రమం ద్వారా బుద్ధి చెప్పాలని వైసిపి చిత్తూరు ఇంచార్జ్ విజయానందరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక వైఎస్‌ఆర్‌సిపి కార్యాలయంలో యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. తమ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈ నెల 12 వ తేదీ ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. వైకాపా రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ ఉదయం 9.30 గంటలకు పివికెయన్ డిగ్రీ కళాశాల వద్ద నుండి ప్రారంభమయ్యే ఈ యువత పోరు ర్యాలీలో పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు ,మహిళలు పాల్గొనాలని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ ర్యాలీగా తరలివెళ్లి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించడంతో కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, బిసి నాయకులు జ్ఞాన జగదీష్, ఇతర వైసిపి నాయకులు, యువజన విభాగం, మహిళా విభాగం పాల్గొన్నారు.

## రాజకీయ వేధింపులు మానుకోవాలి



**నగరి మేజర్‌న్యూస్:** జిల్లాలో స్కూల్ ఆయమ్మల సమస్యల పైన అయూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆశ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య అయమ్మల జిల్లా కార్యదర్శి జయకుమారి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇప్పించాలని ,2018 నుంచి 2021 వరకు సుమారు 36 నెలలు జీతాలు ,ఉమ్మడి జిల్లాలో 350 మందికి పూర్తిగా డబ్బులు ఇవ్వ లేదు. మిగతావారికి 18 నెలలు జీతాలు మాత్రమే ఇచ్చారు. వారికి 14 నెలలు పెండింగ్‌లో ఉన్నాయి. తొలగించిన వారిని పనిలో పెట్టుకోవాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ మీ సమస్యల పైన విద్యాశాఖ అధికారులతో చర్చలు జరిపి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు ,ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి దాసరి చంద్ర , వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి, అయ్యమ్మల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆశ, జయ కుమారి, రాధా ,కోకిల ,లతా ,తులసి ,అయాలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను హౌస్ అరెస్ట్ చేయడం దారుణం

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** అంగనవాడీలు చలో విజయవాడ పానివ్వకుండా హౌస్ అరెస్టులు చేయడం దారుణమని ఈరోజు నాయుడుపేట ఐసిడిఎస్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కార్యదర్శి ఎన్ శ్యామలమ్మ మాట్లాడుతూ అంగన్వాడీలు సమస్యలు కనీస వేతనం ఉద్యోగ భద్రత మినీ వర్కర్లను మేన్ వర్కర్లుగా గుర్తించాలని తదితర సమస్యలపై పరిష్కారానికి శాంతియుతంగా చలో విజయవాడకి పోతున్న అంగన్వాడీలను మధ్యలో నిర్బంధం చేయడం హౌస్ అరెస్టులు చేయడం ఈ కూటమి ప్రభుత్వం ఈ సరికాదని ఇదే విధానాలు చేపడితే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని ఇప్పటికైనా ఈ విధానాలను మానుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శివకవి, ముకుంద, పుష్పలత, కళావతి, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## బోయకొండ గంగమ్మకు వేలం పాట ద్వారా 2.95కోట్లు ఆదాయం

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శక్తి స్వూపిణి బోయకొండ గంగమ్మకు వివిధ వనరుల ద్వారా



రూ 2,95,15, 000లు ఆదాయంగా సమకూరినట్లు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు సోమవారం సంవత్సర కాల పరిమితితో కొండపై నిర్వహించిన వేలంపాటలో కొండపైన కొబ్బరికాయలు పూజా సామాగ్రి విగ్రహించుకొను హక్కును రూ 52.50 లక్షల తో శివకుమార్ హెచ్చుగా పాడి దక్కించుకున్నారన్నారు కొండపై పూల హారాలు నిమ్మకాయ హారములు వడివాల సామాగ్రి చీరలు జాకెట్ పీసులు విక్రయించుకునే హక్కును గణపతి రూ 42 లక్షలు దేవస్థానం పంచాయతీకి చెందిన టోల్గేట్ నిర్వహించుకుని హక్కును 68.50 లక్షలు పెద్ద భోగము చిన్న భోగము సేకరించుకుని వేలంపాట నిర్వహించుకునే హక్కును రూ 82.15 లక్షలతో వెంకటరమణ అలియాస్ రమణ దక్కించుకున్నారన్నారు అదేవిధంగా భక్తాదులు సమర్పించు చీరలు రవికలు, పావడ ఆఫీసులో సేకరించిన హక్కును గంగులప్ప రూ 46.50 లక్షలను హెచ్చుగా పాడి దక్కించుకున్నారన్నారు ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ శశి కుమార్ సర్పంచ్ సోనీ ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువుల వేణుగోపాల స్వామి కల్యాణోత్సవం

**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** వేణుగోపాలస్వామి పున ప్రతిష్ట విమాన గోపుర కలశ ప్రతిష్ట ఆలయ సంప్రోక్షణ కుంబాభిషేక కార్యక్రమాల్లో భాగంగా చివరి రోజున స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే వేద పండితుల ఆధ్వ ర్యంలో త్యాగశాల ప్రవేశం యంత్ర స్థాపన వృషభ లగ్నమందు ప్రాణ ప్రతిష్ట నాడి సంధానము కళా హెూమము జయతి హెూమము పూర్ణాహుతి కుంబాభిషేకము నివేదన మహా మంగళహారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సాయంత్రం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామికి కళ్యాణం తదనంతరం గ్రామ ఉత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు స్వామి అమ్మవారు గరుడ వాహనంపై ఇంటింటి పూజలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.



## ఏపీ రాష్ట్ర వకఫ్ బోర్డ్ సిఈఓ మహమ్మద్ అలీ కలిసిన జాఫర్ అలీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్క్ బోర్డు సీ ఈ వోను విజయవాడలో మర్యాద పూర్వకంగా గవర్నమెంట్ సర్ ఖాజీ జాఫర్ అలీ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జాఫర్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ముస్లిం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్న వయసులో ఖాజి పదవి రావడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను సీఈఓ అభినందించారు.

## 12న జరిగే 'యువత పోరు'ను విజయవంతం చేయండి

: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** పేద విద్యార్థుల ఫీజులకై పోరాడుదాం.. బాధితులకు భాసటగా నిలుద్దాం.. జగనన్న ఆదేశాలను పార్టీలోని నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా తీసుకుని 12న జరిగే యువతపోరును విజయ వంతం చేయాలని చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు.



సోమవారం యువత పోరుకు సంబంధించిన పోస్టర్లను తుమ్మలగుంటలో ఆవిష్కరించారు. చంద్రగిరి నియోజక వర్గంలోని ఆరు మండలాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధిత విద్యార్థులను, వారి తల్లిదండ్రులను వెంట బెట్టుకుని తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు తరలిరావాలని కోరారు. కూటమి ప్రభుత్వం వల్ల ఫీజు రీయంబర్స్ మెంట్ ఆగిపోయి ఇబ్బందులు పడ్డ బాధిత కుటుంబాలు యువత పోరులో పాల్గొనేందుకు కలెక్టర్ కార్యాలయం వద్దకు స్వచ్ఛందంగా తరలి రావాలని మనవి చేశారు. ప్రభుత్వంలో కదలిక రావాలంటే మనమంతా ఏకమై పోరాడక తప్పదని, పోరాడటం తప్ప వేరే మార్గం లేదన్న నిజాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలియజేశారు. పేద విద్యార్థుల ఫీజు బకాయిల కోసం చేస్తున్న యువత పోరును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఈశ్వరమ్మకు గౌరవ డాక్టరేట్ ప్రదానం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** సామాజిక సేవ మూర్తి, ఆధ్యాత్మిక ధర్మ భగవత్ గీత ప్రచార కర్త ఈశ్వరమ్మకు భారత్ వర్చ్ వల్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక, సేవా రంగంలో వారి సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌ను కర్ణాటక బెంగళూరు



శివాజీ నగర్ ఎ జే. ఇంటర్నేషనల్ హల్ నందు ఏడ్యూకేషనల్ యూనివ ర్సిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో సామాజిక సాంస్కృతిక సేవ, ఆధ్యాత్మిక పలు రంగాలలో సేవలను గుర్తించి చైర్మన్ డా. తంగావెల్టి ఎం. స్వామి ల చేతుల మీదుగా ఈశ్వరమ్మ కు డాక్టరేట్ అందజేశారు.

## రాయచోటిలో హిందువుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- హిందువులపై తప్పుడు కేసులను తక్షణం తొలగించండి...**
**- హిందూ దేవాలయ రక్షణలో రాజకీయాల్లో తగదు..**



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరిగిన వీరభద్ర స్వామి పార్వేటి ఉత్సవంలో అన్యమతస్తులు హిందువులపై చేసిన దాడిని ఖండించి దాడి చేసిన వారిని తక్షణం అరెస్టు చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పట్టణం సురేందర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి తదితరులు డిమాండ్ చేశారు. సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి వీరభద్ర స్వామి పార్వేటి ఉత్సవ ర్యాలీలో అక్కడి ముస్లింలు, అన్య మతస్తులు ఉత్సవంలో పాల్గొన్న హిందువులపై దాడులు చేయడానికి నిరసిస్తూ స్థానిక గాంధీ విగ్రహం నుండి నిరసన బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి లు మాట్లాడుతూ భారతదేశం హిందూ దేశమని అయితే ఈ దేశంలో హిందువులకు, హిందూ దేవాలయాలకు రక్షణ కరువైందని అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఈనెల మార్చి 4వ తేదీ నిర్వహించిన వీరభద్ర స్వామి పార్వేటి ఉత్సవంలో భాగంగా స్వామి వారు మేళ తాళాలతో వేదమంత్రాలతో భక్తుల భజన నడుమ ఊరేగింపు జరుగుతున్న సమయంలో అక్కడి స్థానిక మసీదు వద్ద కొంతమంది అన్యమతస్తులైన ముస్లింలు ఊరేగింపుగా వెళుతున్న వీరభద్ర స్వామి ఉత్సవాన్ని అడ్డుకోవడం తోపాటు హిందూ మనోభావాలు దెబ్బ తీసే విధంగా దూషించడం అసలు మసీదు ప్రాంతంలో హిందువు దేవతల ఊరేగింపులు నిర్వహించరాదని హిందూ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. అంతేకాకుండా ఉత్సవంలో పాల్గొన్న వారిపై రాళ్లతో దాడి చేసి యుద్ధ వాతావరణాన్ని కల్పించాలని ఆరోపించారు. ఇందులో అనేకమంది హిందువులు తీవ్రమైన గాయాలతో ఆసుపత్రి పాలైన సంఘటన యావత్ హిందూదేశం తీవ్రంగా ఖండిస్తోంది అన్నారు. అయితే వీరభద్ర స్వామి ఉత్సవంలో పాల్గొన్న వారిపై దాడులు చేసిన అన్యమతస్తులను విడచి ఉత్సవంలో పాల్గొన్న హిందువులపై తీవ్రమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం ఏమాత్రం సమంజసం కాదని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న భారతదేశంలో హిందూ కుల మనోభావాలు దెబ్బతిస్తోందని అన్నారు. ప్రముఖంగా ఏ మతస్తులైన వారి వారి దేవుళ్ళకు సంబంధించి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఎక్కడ గాని మసీదు వద్ద ,చర్చల, ఇతర దేవాలయాల వద్ద ఉత్సవాలు నిర్వహించరాదని ఆంక్షలు లేవని అయితే రాయచోటిలో మసీదు వద్ద గల అన్యమతస్తులు ఇలాంటి దాడులకు పాల్పడ్డారు యావత్ హిందూ సమాజం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఉత్సవాలకు ఆంక్షలు విధించి ఉద్యమంలో పాల్గొన్న హిందువులను తీవ్రంగా గాయపరిచిన వారిని తక్షణం అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ హిందువులందరూ సహనాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి ఎదురైతే తదుపరి జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హిందూ దేశాన్ని, హిందూ సంప్రదాయాన్ని, హిందూ దేవాలయాలను కాపాడుకునేందుకు హిందువులందరూ ఏకతాటిపై నిలబడి ఉద్యమించడం తప్పదు అన్నారు. కేంద్రంలో కూటమి ప్రభుత్వం హిందువుల మనోభావాలను కాల రాస్తున్న వారిని ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకోవడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే రాజకీయ పార్టీలు తమ స్వలాభం కోసం హిందూ మనోభావాలను దెబ్బ చేసే విధంగా ఉండకూడదని హితవు పలికారు, జిల్లాఉపాధ్యక్షులు శోభా రాణి,కోశాధికారి శివ కుమార్, వేలు,జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు , మీడియా ఇన్చార్జ్ రామభద్ర అసెంబ్లీ కో కన్వీనర్ కరుణాకర్ సిద్దు కట్టమంచి రవికుమార్ చిన్న రాజులు బాబు జి షణ్ముగం గోకుల్ ఆర్ శేఖర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంకరయ్య మృతి పట్ల పలువురు నివాళి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పోటు గారి భాస్కర్ తండ్రి శంకరయ్య మృతి పట్ల వెదురుకుప్పం మండలం లోని పలువురు నాయకులు నివాళు లర్పించారు. వెదురు కుప్పం మండలం బలిజిమొండి వెంగనపల్లి గ్రామానికి చెందిన శంకరయ్య సోమవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న వివిధ పార్టీ నాయకులు ఆ గ్రామానికి చేరుకుని శంకరయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్యవేడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నూక తోటి రాజేష్, గంగాధర్ నెల్లూరు జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, కూటమి నాయకులు, వైయస్ఆర్సీపీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు విడివిడిగా నివాళులర్పించారు.



## విద్యుత్ సమస్య పరిష్కరించాలని ఏడీఈకి వినతి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని పచ్చికాపల్లం గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కరించాలని కోరుతూ ఏ డి ఈ చంద్రబాబుకు ఏపీ మాల వెల్ఫేర్ కోపరే టివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, జనసేన పార్టీ జీడి నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1998లో పచ్చికా పల్లంలో సర్వే నెంబర్ 212/7 లో 80లి30 సైట్ కొన్నారు. ఈ ఇంటి సైట్‌లో రెండు కరెంటు పోల్ నాటారు. అక్రమంగా ఒక బోరు ఫిట్ చేసి వున్నారు. మూడు రోజుల్లో ఈ సమస్యకు పరిష్కారం చూపాలని, ఒక సాధారణ మనిషిని ఇబ్బంది పెట్టాలని చేస్తే జనసేన ఊరు కోదని ఆ లోకల్ బడా వైసీపీ నాయకునికి పత్రిక ముఖంగా హెచ్చరిక చేసారు. అనంతరం ఏడిఈ మాట్లాడుతూ రెండు రోజులు సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, మండల అధ్యక్షులు విజయ్, నియోజకవర్గ మీడి యా కోఆర్డినేటర్ చంద్రమౌళి, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు వెంకటేష్ టౌన్ విస్ ప్రసిడెంట్ సూరి, సునీల్, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పైకప్పు పునరుద్ధరణ పూర్తి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ పైకప్పునకు నిర్వహించిన పునరుద్ధరణ పనులు సంప్రదాయ పద్ధతుల్లో విజయవంతంగా పూర్తయ్యాయి. 60 వేల చదరపు అడుగులు విస్తీర్ణంలో ఈ పునరుద్ధరణ పనులను చేపట్టారు. ప్రత్యేకంగా వర్షపు నీటి లీకేజీని నివారించేందుకు ప్రాచీన, పర్యావరణహిత పద్ధతులలో పనులను చేపట్టారు. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి విజ్ఞప్తి మేరకు పూణే వెంకటేశ్వర హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత బి.వెంకటేశ్వరరావు 5 కోట్ల వ్యయంతో ఈపనులను చేపట్టారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ఆలయ దైవ సంప్రదాయాలను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషించిందని, సుమారు 500 సంవత్సరాలు మన్నిక ఉంటుందని ఎంపీ తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి భక్తులు తరపున బి.వెంకటేశ్వరరావుకి, వారి బృందానికి తిరుపతి ఎంపీ గురుమూర్తి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఈ మహత్తర కార్యానికి మద్దతు అందించిన ఎపిగ్రఫీ డైరెక్టర్ డా.కె. మునిరత్నం రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బెంగళూరు వృద్ధాశ్రమం సందర్శించచన వివో వలంటీర్స్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బెంగుళూరు బనశంకర్ ఆనం ద్ విహార్ వృద్ధాశ్రమంను సం దర్శించారు. వృద్ధులు నివాసం ఉంటున్న ప్రాంతానికి పరిశీ లించారు. నేషనల్ జూ పార్క్ కి వీటివిఓ వాలంటీర్స్ సందర్శనానికి తీసుకొని వెళ్ళారు. పెద్దవాళ్లు చాలా సంతోషంగా అక్కడున్న జంతువులని ఆనందంతో చూస్తూ గడిపారు. అనంతరం ఓ రెస్టారెంట్ కి తీసుకొని వెళ్లి వాళ్లతో కలిసి భోజనం చేసిన వీటి వివో వాలంటీర్స్. ప్రతి వారం సోమవారం నుంచి శు క్రవారం వరకు వివిధ కార్పొరేట్ రంగంలో పనిచేస్తూ శని ఆదివారాలు నగరంలో ఉన్న ప్రతి ఒక్క ఓల్డ్ ఏజ్ హెూమ్స్ వారానికి ఒక ఓల్డ్ ఏజ్ హెూమ్ హెూమ్‌లో గడిపారు.



# పోలీస్ స్టేషన్‌ను ఆస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పోలీస్‌స్టేషన్‌ను తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సోమవారం నాయుడుపేట, నాయుడుపేట రూరల్ పోలీస్ స్టేషన్లను ఆకస్మీక తనిఖీ చేశారు. కార్యాలయంలోని గదుల తో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అదేవిధంగా రికార్డులను క్షుణంగా పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రెండవ సారి జిల్లా చార్జ్ తీసుకున్న నేపథ్యంలో నాయుడుపేట పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేయడం జరిగిందన్నారు. పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది పనితీరు, పరిసరాలు, సిసి కెమెరాల నిర్వహణ రోడ్డు ప్రమాదాల నివారణ ట్రాఫిక్ సమస్యలు తదితర అంశాలపై పరిశీలించడం జరిగిందన్నారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్న నేపథ్యం లో నివారణ చర్యలు చేపట్టేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. చోరీ కేసులు చేధించడం, రివకరీలు సంతృప్తి కరంగా ఉన్నాయన్నారు. వేసవి నేపథ్యంలో బయట ప్రాంతాల్లో నిద్రించే వారు తగు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిసర ప్రాంతాలు, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కొత్త చట్టాలను ప్రతి పోలీస్ స్టేషన్ నందు అమలు పరచాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సర్కిల్ పరిధిలో తీసుకున్న చర్యలను సమీక్షించారు. బ్లాక్‌స్పాట్స్ దగ్గర రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని, డ్రంకన్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. హత్యలు, హత్యా యత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, తదితర కేసుల రికార్డ్స్‌ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. స్టేషన్ లోని క్రైమ్ రికార్డ్స్‌ను, కేసు డైరీ, రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లోని, గంజాయి , అమ్ముతు న్నారని అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు. అదే విధంగా పోలీసు స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్ద, హొటల్స్ లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజి బుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని, అదే విధంగా రాత్రి మరియు పగల బీట్ల పనితీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడు నేరాలు తగ్గుతాయని తెలిపా రు. అదే విధంగా రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, భూ వివాదాలు, పాత గొడవలు మొదలైన వాటిని లిస్ట్ అవుట్ చేసి ఎలాం టి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళా పోలీసులు ఇంటింటికి వెళ్లి మహిళలపై జరుగుతున్న నేరాలు, కొత్త చట్టాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించేలా వారి పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ వారి ఉద్యోగ భాద్యతలను వివరించి ప్రజలతో ఎలా మెలగాలనే దానిపై సూచించారు. పోలీసు స్టేషన్ సిబ్బందికి సంబంధిం చిన సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు,నాయుడుపేట అర్బన్ సిఐ బాబి, రూరల్ సీఐ సంగమేశ్వరరావు, ఎస్సైలు దారం ఆదిలక్ష్మి, కె.స్వప్న, నాగరాజు, అజయ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ పల్లెకు ఏమైంది?





(మొదటిపేజీ తరువాయి)

లెక్కచేయ కుండా కర్త వ్యం నిర్వహణలో నిమగ్నమయ్యే ఉండేవారు. పొలంలో బంగారు పండి ంచడానికి కృషి చేసే అడ్డా మన పల్లె టూరు. పల్లె పదాలు పాడుకుంటూ చిన్ని చిన్ని చేతులతో వరి నాట్లు నాటే ఆడపడుచుల గేయాలతో పొలం పులకరించి పోయేది.

పైరు ఎదిగి, పూత పూసి, గింజలు కాశి, గింజల బరువుకు నేల కొరిగిన పైరుపై వాలిన గువ్వలను చూస్తుంటే మనసు పలకరించి పోయే ది. పండిన పైరు తల్లిని కోత కోసి జోడెడ్లతో నూర్పించి, ధూళి వేరు చేసి బంగారు రాశులు ఇంటికి చేర్చే రైతన్నల సంతోషం ఇంతింత కాదు.

# తెప్పపై రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామివారి అభయం





**తిరుమల మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి వార్షిక తెప్పోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామివారు తెప్పలపై భక్తులకు అభయమిచ్చారు. ముందుగా స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో వైభవంగా ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు విద్యుద్దీపాలతో అందంగా అలంక రించిన తెప్పపై స్వామివారు ఆశీనులై పుష్కరిణిలో మూడుసార్లు విహరిస్తూ భక్తులను కటాక్షించారు. వేదం, గానం, నాదం మధ్య తెప్పోత్సవం వేడుకగా జరిగింది. కాగా, మూడవరోజు శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్ప స్వామి వారు తిరుచ్చిపై సర్వాలంకార భూషితుడై పురవీధుల్లో ఊరేగిన అనంతరం కోనేటిలోని తెప్పపై ఆశీనుడై మూడుసార్లు విహరిస్తూ భక్తులను అనుగ్ర హిస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# తిరుపతి నుంచి అయోధ్య వరకు శ్రీరామ రథయాత్రకు ఆహ్వానం

**కల్కి భగవాన్ కు శ్రీవారి ప్రసాదం అందజేత... రథయాత్రకు సంపూర్ణ సహకారం కల్కిస్వామి వెల్లడి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** త్వరలో తిరుపతి నుంచి అయోధ్య వరకు కొనసాగే శ్రీరామ రథయాత్రకు రావలసిందిగా మహారాష్ట్రకు చెందిన కల్కి భగవాన్‌ను ఆహ్వానిస్తూ రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన దక్షిణ భారతదేశ బాధ్యులు కృష్ణ కిషోర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుకుమార్ రాజులు శ్రీవారి ప్రసాదాన్ని అందజేసారు. ఇటీవల మధ్యప్రదేశ్ దాతీయాలో జరిగిన జాతీయస్థాయి సమావేశంలో కల్కి స్వామీజీని కలిసి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రం, కలియుగ వైకుంఠం తిరుపతి నుంచి కొనసాగే శ్రీరామ రథయాత్రకు తన వంతు సంపూర్ణ సహకారం అందజేస్తామన్నారు. ప్రారంభం నుంచి రథయాత్ర కొనసాగే చివరి వరకు తన బృందం అందు బాటులో ఉంటుందన్నారు. ఇందులో భాగ స్వామి కావడం, మీరు ఆహ్వానించడం భగ వంతుని అనుగ్రహంగా భావిస్తున్నామన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన జీవితం



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చునని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చౌడేపల్లిలో ఆయన ఇంటింటికి చెత్తబుట్టలను అందించారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతతో అంటువ్యాధులకు దూరంగా ఉండవచ్చును అన్నారు ప్రతిరోజు ఇంటి నుండి వెలువడే వ్యక్త పదార్థాలను చెత్తబుట్టలో వేసి పంచాయతీ కార్మికులకు అందజేయాలన్నారు. అనంతరం పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తల సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో విజయవాడ కార్యక్రమాన్ని యూనియన్ నాయకులు తలపెట్టగా, మండలంలో ప్రాజెక్ట్ అధికారులు మీటింగ్ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న సిబ్బందిని మీటింగ్ పేరుతో రమ్మనడం దారుణం అన్నారు. ప్రభుత్వ ఎన్నికలు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

## విద్యా సమాగ్రి పంపిణీ



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బాబు అగ్రహారం ఉన్నత పాఠశాలో 114 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి తెలుగు గంగ కాలనీలో గవర్నమెంట్ ట్రైబల్ స్కూల్‌లో 73 మంది విద్యార్థులకు రాజీవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో 29 మంది పదవ తరగతి విద్యార్థులకు శ్రీకాళహస్తిలో ఉన్న పిల్లారి ఫౌండేషన్ అధినేత చేత 225 మందికి పరీక్ష కిట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లారి ఫౌండషన్. అధినేత అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** మహిళా దినోత్సవ సందర్భంగా చౌడేపల్లి కోటక్ బ్యాంకు నందు మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయురాలు రెడ్డమ్మ లలిత ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆఫీసర్ ఇస్సానాగలక్ష్మి వాసవి వనిత క్లబ్ కోశాధికారి కలపాటి వాణి మాధవి అరుణ కుమారి కోటక్ అడిషనల్ మేనేజర్ తులసి వీరికి కోటక్ మేనేజర్ నవీన్ కుమార్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడు మృతి పట్ల సంతాపం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని గోపిశెట్టిపల్లి పంచాయతీ దళితువాడికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు పళ్ళిపట్టు శ్రీరాములు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపిన అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ఎనలేని కృషి చేశారని ఇతను మృతి పట్ల పార్టీకి తీరంలోట అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చంగ్రలా యాదవ్, అన్నామలై, జనార్ధన్ రాజు, నాగేశ్వరరావు, హేమంత్ రెడ్డి ,రాజేంద్ర రెడ్డి ,రవి యాదవ్, రాధాకృష్ణ యాదవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ యుగంధర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో సంతాపం వ్యక్తం చేశారు.

## బీద రవిచంద్రకు తెదేపా నేతలు అభినందనలు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** శాసనసభ్యుల కోటానుంచి టిడిపి తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా గెలుపొందిన టిడిపి సీనియర్ నేత, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ ను సోమవారం వెలగపూడి సచివాలయం నందు సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మండలం లోని తెలుగు దేశం పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికైన బీద రవిచంద్ర ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు. ప్రజాసమస్యలను శాసన మండలి దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి దేవా రెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, స్వర్ణముఖి ఆని కట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, నాయకులు సిద్దులయ్య నాయుడు, మురళి నాయుడు, మదన్ మోహన్ నాయుడు,కృష్ణ నాయుడు, పెళ్లకూరు గోపాలకృష్ణ పాల్గొన్నారు.



# మంగళ విద్యా వాణి 34వ సంచికను ఆవిష్కరించిన సంయుక్త కలెక్టర్ విద్యాధరి



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే నిర్వహిస్తున్న మాసపత్రిక మంగళ విద్యా వాణి 34వ సంచికను సోమవారం చిత్తూరు జిల్లా సంయుక్త కలెక్టర్ జి .విద్యాధరి కలెక్టరేట్ లోని ఆమె కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ మాస పత్రిక సైన్స్ కు సంబంధించి ప్రత్యేక సంచికగా విడుదల చేస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి సంయుక్త కలెక్టర్ కు వివరించారు. ఈ మాస పత్రికను ఆవిష్కరించిన సంయుక్త కలెక్టర్ మంగళ విద్యా వాణి 34వ సంచికను పరిశీలించి పాఠశాలలో ఇలాంటి మాస పత్రికను నిర్వహిస్తూ విద్యార్థులతో రచనలు చేయడం గర్వకారణమని పాఠశాల ఉపాధ్యాయులను కొనియాడారు. పాఠశాలలో మౌలిక వసతులు గురించి తెలుసుకొని పాఠశాలకు 15వేల రూపాయల పుస్తకాలను అందజేస్తానని తెలిపారు. మాస పుత్రిక సంపాదకులు గణిత అవధాని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు హెచ్ అరుణ శివప్రసాద్ మాట్లాడుతూ ఈ సంచికలో ఎక్స్ కిరణాల గురించి ఆవర్తన పట్టికకు ఆధ్యుడు మెండలీఫ్, గెలీలియో,సివి రామన్ల గురించి, సైన్స్ ఆవిష్కరణల గురించి ప్రత్యేక సంచికగా 34వ సంచికను విడుదల చేశామని తెలిపారు .ఈ సంచికకు దాతగా నలగంపల్లి కి చెందిన పారిశ్రామికవేత్త ధరణి ప్రసాద్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భారతి, సంపంగి పాల్గొన్నారు.



## హైందవ ధర్మం కోసం ఆర్‌హెచ్‌విఎస్ సంఘీభావం

**- రాయచోటి దుర్ఘటన దురదృష్టకరం**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** ప్రశాంతంగా హైందవ సంప్రదాయం ప్రకారం హిందువులు తమ పండుగలను జరుపుకుంటుండగా రాయచోటి లో జరిగిన ముస్లిం ముష్కరుల దౌర్జన్యకాండ దురదృష్టకరమని రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి సుకుమార్ రాజు అన్నారు. సోమవారం తిరుపతి జిల్లా కేంద్రం ఆర్డీవో కార్యాలయం వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆర్ హెచ్ వి ఎస్ ప్రతినిధిగా సంఘీభావం తెలిపి ముస్లింల అరాచకాలను ఖండించారు. స్థానిక పోలీసులు హిందువులపై కేసు పెట్టడం అన్యాయమని ఆ పోలీసులను సస్పెండ్ చేయకపోతే చలో రాయచోటి కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ హైందవ ధర్మం కోసం ప్రాణాలర్పిస్తామన్నారు. ఎస్సైను విధుల నుంచి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

## వైకాపా వాణిజ్య విభాగం అధ్యక్షుడుగా బోడిరెడ్డి నిరంజన్ రెడ్డి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీలో పదవుల జాతర మొదలైయ్యింది. యువతకు ప్రాధన్యత ఇస్తూ పలువురిని నియోజకవర్గ పరిదధిలో పదవులను మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెవిరెడ్డి హార్షిత్ రెడ్డి లు ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం కట్టబెట్టారు. రామచంద్రాపురం మండలం నెమళ్ళగుంటపల్లికి చెందిన యువ నాయకుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త బోడిరెడ్డి నిరంజన్ రెడ్డికి చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడుగా ఎంపిక చేశారు. నాయకులందరూ బోడిరెడ్డి నిరంజన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువెత్తాయి. ఈసందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా ఎంపిక చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి లకు, రామచంద్రాపురం మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి బాధ్యతగా సేకరించి చంద్రగిరి నియోజకవర్గంలోని వర్తక, వాణిజ్య రంగాలలో ఉన్న ప్రతి ఒక్కరిని ఎప్పటికప్పుడు సమావేశాలు జరిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. యువతకు ప్రాధాన్యమిస్తూ పలు పదవులను కట్టబెట్టిన జిల్లా పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

## పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్ సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం..!

**- సుప్రీంకోర్టు తీర్పు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వర్తించవా...?**

**- బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు చందు**



**కుప్పం, మేజర్‌న్యూస్ :** సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేయడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు చందు తెలిపారు. సోమవారం కుప్పం పట్టణంలో పాత్రికేయులతోమాట్లాడుతూ అనుమతి లేకుండా సునీల్ కుమార్ విదేశాలకు వెళ్లారనే కారణంగా ఆయనను సస్పెండ్ చేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాని తెలిపారు.పీవీ సునీల్ కుమార్ పూర్తిగా తన సొంత ఖర్చులతో, వ్యక్తిగత హోదాలో అమెరికాలో ఉంటున్న కుమారుడిని చూడటానికి వెళ్లారని, విదేశాలకు వెళ్లే హక్కు పూర్తి వ్యక్తిగత స్వేచ్ఛ అని, భారత అత్యున్నత న్యాయస్థానం ఐపీఎస్ అధికారి సతీష్ చంద్ర వర్మ కేసులో ఇదే విషయాన్ని పునరుద్ఘాటించిందని తెలిపారు. మరి సుప్రీంకోర్టు యొక్క సూచనలను కూడా పాటించకుండా ప్రస్తుతం ఒక ఐపీఎస్ అధికారిని సస్పెండ్ చేయడం కేవలం ప్రభుత్వ కుట్రగానే భావించాల్సి ఉంటుందన్నారు. నిబంధనల ప్రకారం నోటీసు జారీ చేసి ఆయన వివరణ కోరాలని, ఆయన ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోతే అప్పుడు తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఈ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోలేదని, ప్రభుత్వం కనీసం నోటీసు జారీ చేయకుండా ఏకపక్షంగా సస్పెండ్ చేయడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వెనుకబడిన వర్గాల అధికారులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, ప్రస్తుతం సస్పెండ్ కు గురైన అధికారి తన ఉద్యోగ ధర్మంలో ఇంతవరకు ఒక్క మెమో కూడా తీసుకోలేని ఆఫీసర్ గా పేరు పొందాడని, అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా కూడా అవార్డులు గుర్తు చేశారు. రాష్ట్రంలో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా అవమానిస్తోందని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం ఐపీఎస్ అధికారి సస్పెన్షన్ విషయాన్ని పునరాలోచించి, సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక్ దళ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గోవిందప్ప, బహుజన సేన జిల్లా నాయకులు బుర్ర సతీష్, వేలు, కుమార్, తిమ్మరాయప్ప సమత సైనిక్ దళ్, రాము, చౌడప్ప రంగనాథన్, లక్ష్మీపతి, శ్రీనివాసులు, శరత్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 20 లీటర్లు సారా స్వాధీనం- సారా ఊట ధ్వంసం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ వైవి పవన్‌కుమార్ వెదురుకుప్పం మండలం గిరిగిదొన అటవీ ప్రాంతంలో తమ సిబ్బందితో కలిసి సోమవారందాడులు నిర్వహించారు. అటవీ ప్రాంతంలో 20 లీటర్లు నాటు సారా ను స్వాధీనం చేసుకుని 200 లీటర్లు సారా ఊట ను ధ్వంసం చేసినట్లు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ తెలిపారు. నాటు సారా తయారు చేసిన వ్యక్తి గరిగిదన గ్రామానికి చెందిన గోపిగా గుర్తించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. దాడుల్లో తమ సిబ్బంది దేవప్రసాద్, ఢిల్లీ బాబు, రాజేష్, తంబీస్, కృష్ణవేణి, దీప లు పాల్గొన్నట్లు తెలిపారు

## విద్యార్థులకు అండగా యువతపోరు



**నగరి మేజర్ న్యూస్ :** విద్యార్థులకు అండగా నిలబడి యువతపోరు చేద్దామని మాజీ మంత్రి ఆర్కేరోజా సోదరులు కుమారస్వామి రెడ్డి అన్నారు. మాజీమంత్రి నివాస కార్యాలయం వద్ద ఆయన యువతపోరు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వంపై పార్టీపరంగా పోరుబాటకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు ఇచ్చిన సంగతి అందరికీ విధితమే అన్నారు. ఈ మేరకు ఈ నెల 12వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యువతపోరు కార్యక్రమం నిర్వహించనున్నారన్నారు. ఆయన ఆదేశాలు, మాజీ మంత్రి ఆర్కేరోజా సూచనల మేరకు ఫీజు రియింబర్స్‌మెంట్ రాక అవస్థలు పడుతున్న విద్యార్థులకు అండగా ప్రతి కార్యకర్త నిలబడాలన్నారు. నూతనంగా పార్టీపదవులు పొందినవారు ఈ విషయంలో చురుకుగా వ్యవహరించాలన్నారు. స్థానికంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించి అనంతరం తిరుపతిలో జిల్లా అధ్యక్షులు కరుణాకర రెడ్డి ఆధ్వర్యంలో జరిగే యువతపోరు కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరి, పుత్తూరు మున్సిపల్ చైర్మన్లు, వైస్‌ఛైర్మన్లు, ఎంపీపీలు, మండల పార్టీల అధ్యక్షులు, బీసీ, ఎస్సీ అనుబంధకమిటీల రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కౌన్సిలర్లు, ఎంపీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష సామాగ్రిని పంపిణి



**నాగలాపురం మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, నాగలాపురం మండలం, ఎస్ఎస్ పురం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థులకు శ్రీకాళహస్తి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు పుష్కర గ్రహీత డాక్టర్ వై కోటేశ్వర్ బాబు పరీక్ష సామాగ్రిని పంపిణి చేశారు. సోమవారం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు గోపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘ సేవకులు డాక్టర్ కోటేశ్వర్ బాబు విద్యాసామగ్రిని అందించారు. త్వరలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎస్.ఎస్ పురం ఉన్నత పాఠశాల చదువుకుంటున్న 51 మంది 10వ తరగతి విద్యార్థి,విద్యార్థులకు ఫ్యాడ్లు,పెన్సిల్, రబ్బర్,పెన్నులు తదితర పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు పుష్కర గ్రహీత డాక్టర్ కోటేశ్వర బాబు మాట్లాడుతూ గత దశాబ్దంగా శ్రీకాళహస్తి మండలంలోని పలు ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. ఇందులో భాగంగానే గత మూడేళ్లుగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని కూడా పంపిణీ చేస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలో కేవలం శ్రీకాళహస్తి మండలం గాక సత్యవేడు నియోజకవర్గంలోనూ తమ సేవా కార్యక్రమాలను విస్తరించినట్టు ఆయన చెప్పారు. కాగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పరిష్కరించుకుని నాగలాపురం మండలం ఎస్ఎస్ పురం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రిని వితరణ చేశారు. అంతకు మునుపు పాఠశాల హెచ్ఎం గోపి ఆధ్వర్యంలోని ఉపాధ్యాయ బృందం సంఘ సేవకులు డాక్టర్ కోటేశ్వర్ బాబుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత పోరు విజయవంతం చేయండిలి

**వెంకటగిరి మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మార్చి 12వ తేదీ బుధవారం నిర్వహించనున్న యువత పోరు కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి శ్రేణులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజయవంతం చేయాలని పట్టణ వైఎస్ఆర్సిపి కన్వీనర్ పులి ప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక నేదురుమల్లి నివాసంలో సోమవారం యువత పోరు పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు, నిరుద్యోగులు,యువత పాల్గొనాలని తెలియజేశారు.వసతి దీవెన కింద ఇవ్వాల్సిన నిధులు, ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు రూ.3000లు భృతి ఇవ్వాలని, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించుకొని, పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో ఉంచాలని డిమాండ్లపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆరి శంకరయ్య ఎం ఏ నారాయణ ,సుబ్బారావు, తంగా పేచిరాజు రాజారెడ్డి నాయకులు పాల్గొన్నారు.



## మంగళ విద్యా వాణి 34వ సంచికను ఆవిష్కరించిన సంయుక్త కలెక్టర్



**బంగారుపాలెం మేజర్ న్యూస్ :** బంగారుపాలెంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే నిర్వహిస్తున్న మాసపత్రిక మంగళ విద్యా వాణి 34వ సంచికను చిత్తూరు జిల్లా సంయుక్త కలెక్టర్ జి .విద్యాధరి గారు తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ మాస పత్రిక సైన్స్ కు సంబంధించి ప్రత్యేక సంచికగా విడుదల చేస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి సంయుక్త కలెక్టర్ కు వివరించారు. ఈ మాస పత్రికను ఆవిష్కరించిన సంయుక్త కలెక్టర్ మంగళ విద్యా వాణి 34వ సంచికను పరిశీలించి పాఠశాలలో ఇలాంటి మాస పత్రికను నిర్వహిస్తూ విద్యార్థులతో రచనలు చేయడం గర్వకారణమని పాఠశాల ఉపాధ్యాయులను కొనియాడారు. పాఠశాలలో మౌలిక వసతులు గురించి తెలుసుకొని పాఠశాలకు 15వేల రూపాయల పుస్తకాలను అందజేస్తానని తెలిపారు. మాస పుత్రిక సంపాదకులు గణిత అవధాని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు హెచ్ అరుణ శివప్రసాద్ మాట్లాడుతూ ఈ సంచికలో ఎక్స్ కిరణాల గురించి ఆవర్తన పట్టికకు ఆధ్యుడు మెండలీఫ్, గెలీలియో, సివి రామన్ల గురించి, సైన్స్ ఆవిష్కరణల గురించి ప్రత్యేక సంచికగా 34వ సంచికను విడుదల చేశామని తెలిపారు .ఈ సంచికకు దాతగా నలగంపల్లి కి చెందిన పారిశ్రామికవేత్త ధరణి ప్రసాద్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భారతి, సంపంగి పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై పీజు పోరు విజయవంతం చేయండి

### మాజీ ఎమ్మెల్యే కిలివేటి

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** వైయస్. ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కాకిని గోవర్ధన్ రెడ్డి, ఆదేశాల మేరకు ఈ నెల 12 తేదీన ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న విద్యార్థుల తల్లి తండ్రుల కు మద్దతుగా ప్రభుత్వంపై పీజు పోరు కార్య గ్రామాన్ని విజయ వంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గిలి వేటి సంజీవయ్య సోమవారం విలేకర్ల సమేశంలో పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదరికమే ప్రమాణికంగా తీసుకుని ప్రతి పేద కుటుంబాలకు విద్యను అందుబాటులోకి తీసుకు వచ్చి వారికి పీజు రియంబర్స్ తీసుకు వచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తండ్రి ఆశయాలను నెరవేర్చిం దుకు అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొంది ముఖ్య మంత్రి కావడంజరిగిందని అన్నారు. ఆనాటి నుండి 5 సం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల గుండెల్లో నిలిచి పోయారని న్నారు. అటు అభివృద్ధి ఇటు సంక్షేమం రెండు కళ్ళుగా చూశారు. పేద విద్యార్థులకు ప్రవేటు స్కూల్స్ కి దీటుగా నాడు నేడు కార్యక్రమం తో ప్రతి పాఠశాల ను అభివృద్ధి చేసి చూడించిన ఘనత ఆయనకే దక్కంనన్నారు. ప్రస్తుత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి పేదలు అంటే నే గిట్టదని అన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యా దేవిన, వసతిదీవెనకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని అన్నారు. అధికారం దాహంతో రాష్ట్ర ప్రజలకు సూపర్ 6 సూపర్ 7 అంటూ ప్రజలను నమ్మించి ఓట్లు వేసుకుని ముఖ్య మంత్రి అయిన వెంటనే చూస్తేనే భయమేస్తుంది. అనడం సిగ్గు చేటు అన్నారు. అంతే కాకుండా నాడు, నేడు ఊసేలేదు ఫ్రి, బస్సు, తుస్సు, నీకు 15 వేలు, నీకు,15 వేలు, తుస్సు, రైతు భరోసా, తుస్సు అని ప్రజలను మోసం చేశారని అన్నారు. 20 లక్షలు ఉద్యోగాలు, నిరుద్యోగ భ్రుతి, అన్ని గారికి వదిలేసారని అన్నారు. అధికారంలో రాక ముందు జన సేనా అధినేత పవన్ కల్యాణ్ ప్రచారంలో ఉన్న ఊపు పదవి వచ్చిన తరువాత అదే చాలు అన్నా రీతిలో ఉండి పోయారు. ఇక పోతే 4 లక్షల 50 వేల మంది వారెంటర్లు ను రోడ్డు పడేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్లూరు అనిల్‌రెడ్డి, కృపాకర్ రెడ్డి, జెట్టి వేణు, సురేష్, యం, సురేష్, నాయుకులు, సర్పంచ్ లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్పిరిచువల్ సొసైటీ 32వ వార్షికోత్సవ వేడుకలు

**-ధ్యానం ప్రతి ఒక్కరికి అవసరం**
**- ప్రపంచానికి యోగ, ధ్యానం అందించింది భారతదేశం**
**- తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జ్ ఎం గురునాథ్ వెల్లడి**

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** తిరుపతి స్పిరిచువల్ సొసైటీ 32వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుపతి జిల్లా మూడవ అడిషనల్ జడ్జ్ ఎం. గురుమూర్తినాథ్ పత్రీజీ మెరిట్ స్కాలర్‌షిప్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ధ్యానం ప్రతి ఒక్కరికి అవసరమని నిత్యజీవితంలో మనం ఎదుర్కొనే తీవ్రమైన భక్తులను తట్టుకోవడానికి ఇది దోహదం చేస్తుందని చెప్పారు ముఖ్యంగా విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో ఎదుర్కొనే మానసిక ఒత్తిడి లో నుంచి బయటపడేందుకు ధ్యానం దోహదం చేస్తుందని అన్నారు ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలని అభిప్రాయపడ్డారు. పత్రీజీ మెరిట్ స్కాలర్‌షిప్ ద్వారా 2025 - 26 విద్యా సంవత్సరానికి తిరుపతి అర్బన్ పరిధిలో ఉన్న మున్సిపల్ హై స్కూల్, ప్రభుత్వ హై స్కూల్ 9వ తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు ఫస్ట్ ప్రైజ్ గా 3,116 లు, సెకండ్ ప్రైజ్ గా 2116లు, మూడవ ప్రైజ్ గా 1,11 6 అందజేయడం జరుగుతుంది. తిరుపతి స్పిరుచ్యువల్ సొసైటీ జూమ్ యాప్ ను అడిషనల్ ఎస్పీ రవి మనోహర అచారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జిల్లా జ డ్జ్ హజరత్, టీటీడీ విజిలెన్స్ డిఎస్పి బాలిరెడ్డి, తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తిరుపతి సొసైటీ అధ్యక్షులు కంచి రఘురాం మాట్లాడుతూ 1994లో బ్రహ్మశ్రీ, గురుజి సుభాష్ పత్రి తిరుపతిలో తనను కలవడం జరిగిందని వివరించారు. ఆనాడు ఆయన తన ఉద్యోగాన్ని, కుటుంబాన్ని వదులుకొని ధ్యాన వ్యాప్తికి కదలి వచ్చారని వివరించారు. ఈ క్రమంలోనే స్వర్గీయ బీమాస్ రఘు సముద్రాల లక్ష్మణయ్య ఎంతో సహకరించి తిరుపతిలో ధ్యాన వ్యాప్తికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. నేడు తిరుపతి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం గానే కాకుండా ధ్యాన కేంద్రంగా కూడా విరాజిల్లుతోందని అన్నారు. తిరుపతి స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటింటా ధ్యాన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని నేడు తిరుపతిలో ధ్యానుల సంఖ్య పెరుగిందని అన్నారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు నేడు ధ్యానం చేయడం ఆహ్వానించదగ్గ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్లు రిటైర్డ్ ఎంఈఓ పి జయ చంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు కే ప్రసాద్ రాజు, లెక్చరర్ డి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు కె శాంతి వనజ, ఆర్. మల్లీశ్వరి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# మహిళల సాధికారిత తెలుగదేశంతోనే సాధ్యం

### తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి



**గూడూరు, మేజర్‌న్యూస్:** మహిళల సాధికారతకు తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తెలుగు మహిళ కారదర్శి గుండాల లీలావతి కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు మహిళా సంక్షేమం సాధికారత భద్రత కోసం వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని అనేక పథకాలు కార్యక్రమాలను ప్రారంభించడం శుభపరిణామం అన్నారు. లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలే లక్ష్యంగా సర్ఫ్, మెప్మా, ఎంఎస్ఎంఈ రంగాలలో మహిళల కోసం ప్రత్యేకంగా కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందని సంతోషం వ్యక్తం చేశారు.

# ఎన్ఆర్‌జిఎస్ సామాజిక తనిఖీ గ్రామ సభలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఎన్ఆర్‌జిఎస్‌లో గత ఏడాది జరిగిన ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీ బృందం తనిఖీలు నిర్వహిస్తుంది. ఈ తనిఖీలలో భాగంగా సోమవారం నెత్త కుప్పం రచ్చబండ వద్ద గ్రామసభలను ఎస్ ఆర్ పి వెంకటయ్య, డి ఆర్ రవిశంకర్ కుమార్‌లు నిర్వహించారు. 64 పనులకు గాను రూ.83 లక్షలు ఖర్చు చేశారన్నారు. పూర్తి వివరాలకు ఎంపీడీవో కార్యాలయంలో జరిగే బహిరంగ సభలో వివరిస్తామన్నారు. మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జగన్ రాయల్, ఏపీఓ, హంసవేణి, మమత, ఫీల్డ్ అసిస్టెంట్ పురుషోత్తం పాల్గొన్నారు.



# నారిశక్తికి పర్యావరణ హిత సైకిళ్ళ పంపిణీ

**శాంతిపురం మేజర్ న్యూస్:** స్థానిక మండల సచివాలయం వెనుక మైదానంలో మహిళలకు సైకిళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం వెలుగు కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని తెలిపారు.మహిళల అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం మహిళలకు రాయితీ ధరతో ఈ సైకిళ్ళను ఎమ్మెల్సీ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు విశ్వనాథ నాయుడు, సర్పంచ్ విజయరామరెడ్డి ప్రధాన కార్యదర్శి పి వి నాగరాజు,మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్, ఆర్ ఎస్ మనీ, గోపాల్, బాలసుబ్రమణ్యం,రమేష్, శ్యామలమ్మ, అనసూయమ్మ, రూప, సుగుణమ్మ, కళావతి, ఏపిఎం శ్రీనివాసులు సీసీలు గోపీనాథ్, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, జ్యోతిలక్ష్మి, సంఘమిత్రలు, పలువురు టిడిపి నాయకులు, ఈ సైకిల్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

### సిఎంను ప్రత్యేకంగా కలసి విన్నవించిన ఎమ్మెల్యే అమర్

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని స్థానిక శాసనసభ్యులు అమరనాథ రెడ్డి సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలసి విన్నవించారు. శాసనసభ సమావేశాలకు హాజరైన ఆయన సమావేశానంతరం నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోరుతూ సీఎంను తన కార్యాలయంలో ప్రత్యేకంగా కలిశారు. నియోజకవర్గంలో సాగు తాగునీటి శాశ్వత పరిష్కారానికై గంగన్న శిరస్సు, కైగల్ ప్రాజెక్టుల ఏర్పాటు, రైతుల సౌకర్యార్థం మోడల్ మార్కెట్ యార్డ్ ఏర్పాటు, విద్యార్థుల కొరకు సంక్షేమ హాస్టళ్ళు, స్కూల్ భవనలు, బైరెడ్డిపల్లి నందు జామియా మసీద్, షాదీ మహాల్స్, వి.కోటలో కోల్డ్ స్టోరేజ్‌లతో పాటు కళాశాలల ఏర్పాటుకు సహకరించాలన్నారు. అదేవిధంగా ఎన్నికలకు ముందు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన గ్రామాలలోని స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు నిధులను కేటాయించి ఆదుకోవాలని కోరారు. ప్రతి అంశంపై సిఎంకు క్షుణ్ణంగా ఆయన వివరించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ అభివృద్ధి పూర్తిస్థాయిలో కుంటుపడిందని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులన్నింటినీ వైకాపా నేతలు అభివృద్ధి చేయకపోవడంతో సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని తెలియజేశారు. కాబట్టి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల నిధులను అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. దీనిపై స్థానికులంగా స్పందించిన సీఎం పలమనేరు అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దూళిపాల నరేంద్ర, మాజీ ఎమ్మెల్యే గాంధీ,తదితరులు పాల్గొన్నారు.



# జీరో పావర్టీ పీ-4 పోస్టర్‌ను విడుదల చేసిన కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్ నందు జీరో పావర్టీ పి-4 పోస్టర్‌ను డిఆర్ఓ నరసింహులుతో కలిసి విడుదల చేశారు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా స్వర్ణాంధ్ర -2024లో భాగంగా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు పీ-4 విధానం అమలు చేయడం జరిగింది అని అన్నారు. పీ4 ప్రభుత్వం, దాతలు, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇంటిఅభివృది, ప్రతి గ్రామానికి ప్రగతి కల్పనకు సమాజంలో ఉన్న 20% అత్యంత నిరుపేదల అభ్యున్నతికి టాప్ 10% తెలుగు ప్రవాసులను అధిక సంపన్న వ్యక్తుల సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించుటకు %ూ%4 విధానము రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరివర్తన కొరకు ప్రజలను భాగస్వామ్యము కావాలని ఆహ్వానిస్తూ ప్రజల సూచనలను వెబ్ సైట్ (https://swarnandhra.ap.gov.in/p4) కింద కనబరిచిన క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా వారి అభిప్రాయములను తెలపవచ్చని అన్నారు. మీ సలహాలను ప్రశంసిస్తు ప్రశంశా పత్రమును ఆన్ లైన్ ద్వారా అందించబడుతుందని తెలుపుతూ గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ప్రజలు తమ విలువైన అభిప్రాయాలను మార్చి 9వ తేది నుండి 25వ తేదీలోగా లింక్ (https://swarnandhra.ap.gov.in/p4)ద్వారా కూఆర్‌కోడ్ స్కానింగ్ చేసి తెలుపవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో సి పీఓ ప్రేమచంద్ర, డిఎల్‌డిఓ నారాయణ రెడ్డి, డిపిఓ సుశీల దేవి, పిడి డిఆర్‌డిఎ శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.





# పంటకు గిట్టుబాటు ధర కల్పించండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం రైతుల పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనామాల గురవయ్య డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఈ మాసంలో 1 ఆర్ అండ్ ఆర్ 80 కేజీలు బస్తా 2400 ధర ఉండేది. ప్రస్తుత%శీ% 1650 రూపాయలకు పడిపోవడం జరిగింది. బీపీటీ 80 కేజీలు బస్తాధర 2300 ప్రస్తుతం 1600 రూపాయలకు పడిపోయింది. బుడ్డలు 80 కేజీలు బస్తా గతంలో1800 రూపాయలు ప్రస్తుతం 1600 కి పడిపోయింది. 16కి 38 రకం 80 కేజీలు బస్తా గతంలో 2100 ప్రస్తుతం 1400కి పడిపోయింది. రైతులు ఎండనక, వాననక పగలనకా రేయనక ఆరుకాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు పెట్టుబడికి తెచ్చినటువంటి అప్పులకు వడ్డీలు కట్టలేక బ్యాంకులలో తెచ్చినటువంటి రుణాలు కట్టలేనటువంటి దౌర్భాగ్య పరిస్థితులలో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని ఆశలతో ఉన్నారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులు బ్యాంకులలో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

# బీద రవిచంద్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటనపై టీడీపీ శ్రేణుల హర్షం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** మరోసారి బీద రవిచంద్రకు టిడిపి అధినేత చంద్రబాబు అవకాశం కల్పించడంతో గూడూరు పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలుజరుపుకున్నాయి. .టిడిపి కార్యాలయం, పాతబస్టాండు ప్రాంతంలో నాయకులు, అభిమానులు, కార్యకర్తలు బాణా సంచా పేల్చి స్వీట్లు పంచి పెట్టారు. ఎమ్మెల్సీ అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు ప్రకటించారు.టిడిపిలో అనేక పదవులు అలంకరించిన బీద రవిచంద్రకు మరోసారి ఎమ్మెల్సీ అవకాశం దక్కింది.ఆయన పేరును ప్రకటించడంతో గూడూరు పట్టణంలో సంబరాలు మిన్నంటాయి. స్థానిక టిడిపి కార్యాలయంతో గడియారం స్తంభం వద్ద నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణా సంచా పేల్చారు.స్వీట్లు పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య మాట్లాడుతూ.పార్టీకి వీర విధేయుడిగా ఉన్న బీద రవిచంద్ర పేరును ఎమ్మెల్సీ అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు.ఆయన పార్టీలో ఎన్నో పదవులు పొందారని,కష్ట సమయంలో కూడా పార్టీ వెన్నంటి ఉన్నారని గుర్తు చేశారు.మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చినందుకు సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్‌కు క్రుతజ్ఞతలు చెప్పుకుంటున్నామని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ సంబరాల్లో నాయకులు రహీమ్, సుధాకర్, ఓమ్,సునీల్,ముమ్మడి వెంకటేశ్వర్లు, చరణ్, సందీప్, సాయి, శ్రీనివాసులు, అమరయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ధర్నాకు వెళ్లే వారిని అక్రమంగా అరెస్టు చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నాం



**నగరి, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కార్యకర్తల్లో న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ విజయవాడలో మహాధర్నాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ధర్నాకు వెళ్లే వారిని అక్రమంగా అరెస్టు చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూటమి నాయకులు అంగన్వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది.ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలను విజయవాడ ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా అరెస్టులు చేయడానికి నిరసిస్తూ నగరి అంగన్వాడీ ప్రాజెక్ట్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) నాయకులు నగరి ఆర్టీవో కార్యాలయం దగ్గర నిరసన తెలియపరచి వినతిపత్రం ఇవ్వడం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన పది నెలలు పూర్తికా వస్తుంది ఎన్నికల సందర్భంగా అంగనవాడి ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచుతామని హామీ ఇచ్చి ఇంతవరకు పెంచకపోవడాని నిరసిస్తూ శాంతియుతంగా తమ యొక్క ఆవేదనను ప్రభుత్వానికి తెలియపరచడానికి చలో విజయవాడకు (ఏఐటియుసి సిఐటియు ఐఎఫ్టియు) మూడు సంఘాలు పిలుపు ఇవ్వడం జరిగింది. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలు పెద్ద ఎత్తున పోరాటం చేస్తారు. అంగన్వాడి కార్యకర్తల సమస్యలను ప్రభుత్వ దృష్టి తీసుకు వచ్చే దానికి చలో విజయవాడ కార్యక్రమానికి మహిళలు బయలుదేరి ట్రైన్ బస్సు వెళితే ఎక్కడికక్కడ మహిళా కార్మికులని అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నగరి ఆర్డీవో కార్యాలయం నందు ఏఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నగరి ప్రాజెక్టు అధ్యక్షురాలు బుజ్జమ్మ కోశాధికారి శాంతి ధనలక్ష్మి ఆర్డీ లక్ష్మి దేవిక నీరాజా శకుంతల గీత చంద్ర కార్యకర్తలు పాల్గొన్నారు.